# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక






**Visit TFAS Home Page http://www.tfas.net September – October 2006**


Return Service Requested

# Booming Investments!!

# HYDERABAD PROPERTIES!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors,** promoted by **NRIs from USA**, has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. **Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.**
2. **Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.**
3. **The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.***
4. **Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.**

## *Invest in Hyderabad and get Profited !!!*

*Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad:** We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

***Correspond:***
**buy_sell@lakshmirealtors.com**

***Lakshmi Realtors***

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar,
Ameerpet, Hyderabad - 73, A.P., India
Tel: 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100,
Farmington Hills, MI - 48334.
Tel: 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

**Our website: www.lakshmirealtors.com**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 23 సంచిక : 5

సెప్టెంబరు - అక్టోబరు 2006



**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri


## మా మాట

తెలుగు జ్యోతి పాఠకులకు దీపావళి, విజయదశమి శుభాకాంక్షలు. ఎప్పటిలాగే ఈ సారి కూడా తెలుగుజ్యోతి మీ కథలు, కవితలు, వ్యాసాల వెలుగులతో మీ ముందుకు వస్తుంది. దీపావళి ప్రమిదలే కాదు, మీ తెలుగుజ్యోతి కూడా చక్కగా ప్రకాశించటానికి మీ సహాయ సహకారాలు ముఖ్యంగా మీ రచనలు అవసరం. అలాగే తెలుగుజ్యోతిలో ప్రచురించబడే రచనలపై మీ అభిప్రాయాలను, నిర్మాణాత్మక విమర్శలను, సలహాలను ఆహ్వానిస్తున్నాము. కొన్నాళ్ళుగా తెలుగుజ్యోతిని వెబ్ మాగజైన్‌గా తీసుకు రావటంపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఈ విషయమై పాఠకుల అభిప్రాయం మాకు చాలా విలువైనది. మీ అభిప్రాయాలను editor@tfas.net కి పంపండి.

అక్టోబర్‌లో 14-15 తారీఖులలో వంగూరి ట్రస్టు వారి ఆధ్వర్యంలో 5వ తెలుగు సదస్సు హ్యూస్టన్‌లో జరుగుతుంది. ప్రఖ్యాత చిత్రకారులు, రచయిత, దర్శకులు శ్రీ బాపు ముఖ్య అతిథులలో ఒకరు. మన న్యూజెర్సీ నుంచి కూడా అవకాశం, ఉత్సాహం ఉన్న సాహితీ మిత్రులు ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President | 5 |
| New advertisement rates from Jan 1 | 5 |
| Thanks to Sponsors | 5 |
| ఉన్నతికోసం - మోహన్ వల్లభజ్యోస్యుల | 7 |
| లోకానికిచాటించు-పెమ్మరాజు వేణుగోపాలరావు | 7 |
| ప్రవాసంలోవాన - వైదేహి శశిధర్ | 9 |
| మెఱుపులు -- వేమూరి వేంకట రామనాథం | 11 |
| హరికథ - రాధిక శాస్త్రి | 15 |
| కలయిదనీ - శ్రీనాథ్ జొన్నవిత్తుల | 19 |
| తప్పెవరిది - బి.వి.ఎస్.ఎస్. లక్ష్మి | 26 |
| ఆడా? మగా? - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 30 |
| Those Eyes – Madhavi Bhavaraju | 31 |
| రాముడు మానవుడేనా? - రాధ కాశీనాధుని | 32 |
| డేటింగ్ - సాయిలక్ష్మి | 33 |


**ముఖచిత్రం:**
**దీపావళి -- తురగాచలం**

ఇకపోతే రాబోయే తెలుగు కళా సమితి దీపావళి పండగ సంబరాలు మీ అందరూ చక్కగా ఆనందిస్తారు కదూ!

-- వైదేహి శశిధర్


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December. NEW RATES EFFECTIVE JANUARY 2007.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

## From the President......

అందరికీ దసరా దీపావళి శుభాకాంక్షలు. వేసవి సెలవులు బాగా గడిచాయని, మీవిశేష అనుభవాలు తెలుగు జ్యోతి ద్వారా సభ్యులందరితో పాలుపంచుగోలరని ఆశిస్తున్నాను.

మన సమితి వార్షిక వన భోజనం (పిక్నిక్) విజయవంతంగా జరిగింది. 300 పైగా సభ్యులు అతిధులు వచ్చారు. పెద్దలకు పిన్నలకు ఆటపాటలు, విందు భోజనాలతో చాలా బాగా అందరినీ ఆకట్టుకొనే విధంగా మంచి ఏర్పాట్లు చేసినందుకు సునీత కానుమూరి, సత్య నేమాన, సుధాకర్ ఉప్పల, పతంజలి కడియాల గార్లకు నా అభినందనలు, ధన్యవాదాలు.

లేబర్ డే వీకెండ్ (శనివారం) దివ్య ఏలూరి 'కృష్ణపారిజాతం' కూచిపూడి నృత్యనాటిక, సావిత్రి గారి 'గజేంద్రమోక్షం' హరికథ మన సమితి వేంకటేశ్వర దేవాలయంలో నిర్వహించింది. మనోహరమైన ప్రదర్శన ఇచ్చిన దివ్య గారికి, ఆమె శిష్యురాళ్ళకు మన ధన్యవాదాలు. తిరుపతి దేవస్థానం భాగవాతారిణి శ్రీమతి జయంతి సావిత్రి గారి హరికథ అందరినీ అలరించింది. రాధికా శాస్త్రి గారు హరికథ ప్రాముఖ్యం గురించి వివరించారు. ఈ సంచికలో హరికథ గురించి రాధికగారి వ్యాసం ప్రచురించబడింది.

మన సమితి శాశ్వత సభ్యులయిన గిరిజ, రాం కొల్లూరి దంపతులు వివాహ రజతోత్సవంగా వారికి మన సమితి తరఫున శుభాకాంక్షలు.

పోలెపల్లి దంపతులు ప్రతి ఏటా భారతదేశంలో అనాధ బాలబాలికల సహాయార్ధం HELP Foundation Walkathon నిర్వహిస్తారు. ఈసంవత్సరం నలభై వేల డాలర్ల పైచిలుకు విరాళాలు సేకరించి వారి నిర్విరామ సంఘసేవలో కొత్త శిఖరం అధిగమించారనవచ్చు. వారి గురించి మరోమాట. వేసవిలో మానస సరోవరం యాత్ర చేసి హిమాలయ పర్వతాలలో శిఖరాలు కూడా అధిగమించిన ఫొటోలు, కళ్ళకు కట్టినట్టు వివరణ సమకూర్చారు. అంత దూరం వెళ్ళలేని వాళ్ళం వారితో మాట్లాడి పరోక్షంగా ఆ యాత్ర చేసిన అనుభూతి పొందవచ్చు.

సెప్టెంబర్ 29 Asian Indian Chamber of Commerce Royal Albert Palace లో తమ వార్షికోత్సవంలో ఐదుగురు భారత సంతతి వైద్యులని వారి సేవానిరతికి గుర్తిస్తూ ఘనంగా సన్మానించింది. మన ఉపాధ్యక్షురాలు సునీత కానుమూరి గారు ఆ ఐదుగురిలో ఒకరు (ఏకైక మహిళ) కావటం మన అందరికి గర్వకారణం. ఆమెకి మన అందరి తరఫున అభినందనలు.

అక్టోబరు 22 దీపావళి కార్యక్రమం ఏర్పాటుకి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సంచిక మీకు అందే సమయానికి మీకు వివరాలు flyer ద్వారా తెలియచేస్తాము. అందరు రండి. కొత్త వారిని ఆహ్వానించండి. -- **Ramakrishna Eleswarapu**

### New Telugu Jyothi Advertisement Rates
### Effective January 1, 2007

TFAS appreciates the support of advertisers to meet part of the expenses of Telugu Jyothi. The advertisement rates changed little since the beginning. Trustees approved the following new rates to become effective January 1, 2007.

**Annual Advertisement Rates:**

Half page inside: $200 (One issue: $50)
Half & Half inside (half page ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (One issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: 600

**Sponsorship without advertisement:**

Full page per year: $200
(Will include a note on top of page "This page is sponsored by ..... in honor of ..... )
Full magazine per issue: $600
(Acknowledgement on Telugu Jyothi front cover)

### Thanks for sponsoring full page for a year in Telugu Jyothi with a contribution of $200:

- ✓ Radha Narumanchi in honor Carnatic musicians.
- ✓ Vaidehi Sasidhar in memory of her grandmother Chepuri Saraswati Devi.
- ✓ Bharati Bhavaraju in memory of her parents Turaga Ramarao and Lalita.

### Thanks for sponsoring half page with their advertisement in Telugu Jyothi:

- ✓ Venkaiah Dama
- ✓ Progressive Realty
- ✓ Pediatric & Adolescent Care Associates
- ✓ Livingston Pediatrics
- ✓ Immediate Care Psychiatric Center
- ✓ Cosmic Stone & Tile Outlet

### TFAS Ugadi Program Accounts: April 22, 2006

When we reported the accounts in the last issue, we missed mentioning the generous donation from Mahesh Saladi, our Life Member from New York. Thanks Mahesh!

**New Membership or renewals:** Please download the application form from www.tfas.net.
Please inform **address and telephone number changes** to membership@tfas.net to avoid TFAS paying postage for returned magazines with incorrect address.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

THIS PAGE IS SPONSORED BY PROGRESSIVE REALTY PARTNERSHIP

# PROGRESSIVE REALTY PARTNERSHIP

**Dr. H. S. Gopalaswamy**
33 King Arthur Ct., New City, NY 10956
Phone: (845) 708-0011

**Mr. Venkaiah Dama**
143-02 45th Ave. Flushing, NY 11355
Phone: (718) 886-1034

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

## ఉన్నతి కోసం

భావాతీతము విధి నిర్ణయమే ఒప్పెను ఒకనాడు
యెందుకొ జరిగెను ఓనాడు
లేని ధైర్యమే తెచ్చుకొని, సతి సంతానము తోడుకొని
ఉన్నది అంతా వదులుకొని, విధినే పూర్తిగ నమ్ముకొని
పుట్టిన దేశమె వీడితిమి, తెలియని ఖండమె చేరితిమి...భావా..

పిల్లలకే మంచి జరుగునని, చదువు సామర్థ్యములొచ్చుననీ
కష్టమె సుఖానికి దారియని, బాధే మనిషికి మంచిదని
ఉంటిమి ఓర్పుతొ ముఖ్యమని, కంటిమి బతుకే
అనూహ్యమని..భావా..

స్వార్థమె జీవిత లఖ్యమని, సుఖసాధనయే ధ్యేయమని
ఎవరికివారె యుండుట మేలని, వావి వరిసలే యెందుకనే
సంఘము నేర్పున వివేకత, యిచ్చున నీడ మనమే యోడిన..భావా..
(పాతాళ భైరవి "ప్రేమకోసమే.." పాట అనుకరణ)

మోహన్ వల్లభజ్యోస్యుల, Mamaroneck, NY

## లోకానికి చాటింపు

మూగమనసు కంఠమెత్తి
స్వరరాగములన్ని స్మరించి
మనసు మంచితనానికి
మృదుమధుర భావనల ధ్వని
ఆధారం అవసరమని
లోకానికి చాటింది.

ముకుళించిన పుష్పమొకటి
భానుకిరణ తప్త స్పర్శల
పలుమారు స్మరించుకుని
కాంతికిరణ వేగభావం
ప్రతిమనసుకి రాగభోగమని
లోకానికి చాటింది.

పైనచెట్టు సూది ఆకుల
నంటిపట్టిన మంచుతునకలు
పరావర్తించి మళ్ళించిన
పైడి రంగు సూర్యకిరణము
మంచు వంటి చల్లదనం
మంచిమనసులకది గుర్తని
లోకానికి చాటింది.

— పెమ్మరాజు వేణుగోపాలరావు

# Aravind Doshi, M.D.

(Gujarati & Hindi)

# Aparna Chandrasekaran, M.D.

(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

## Office Hours:

Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

## Tel: 908-822-2277

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:

Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

# ప్రవాసం లో వాన

ఎంతో దూరం లో ఉన్నానని నన్ను తలచుకుని
ఆర్ద్రమైన మా అమ్మ ప్రేమను మోసుకుని
నన్ను వెతుక్కుంటూ ఇంతదూరం ప్రయాణించిన
పావురాయి మెత్తని రెక్కల లాంటి చిన్ని మబ్బు ఒకటి
పేటియో లో కూర్చుని కవిత్వం వ్రాసుకుంటున్న నన్ను
చూడగానే చిరుజల్లయి చల్లగా నా చెంపల్ని స్పృశిస్తుంది.

మరెన్నో మాటలతో నిమిత్తం లేకుండా ఆప్యాయతను
కంటి కొలకులలో వ్యక్తపరిచే నాన్నను గుర్తు చేస్తూ
విశాలమైన ముదురు నీలపు మేఘం ఒకటి
గంభీరంగా వెండితీగల మెరుపుల్ని ఉత్తరీయపు
జలతారు అంచులుగా ధరిస్తుంది.

తన 'అన్నతనం' హుందాని కాపాడుకోవాలి కదాని
బింకంగా కనిపించినా తీరా వీడ్కోలు పలికే సమయానికి
ముప్పిరి కొన్న వెనరును ఒక్కసారిగా చూపించే అన్నయ్యలా ,
తనకేమీ పట్టనట్లు ఆకాశపు సముద్రం లో
నీలి ఓడ లా మంద్రంగా ప్రయాణిస్తూ ఉన్నట్లుండి
ముత్యాల చినుకుల్ని ఒక్కసారిగా వర్షిస్తుంది ఓ తొలకరి మబ్బు.

రేపు ఊరికి వెళుతున్నాననగానే ఈరోజు నుంచే
దిగులు భారాన్ని నల్లని కన్నులు లో మోసుకుంటూ
తన ప్రేమతో ఉక్కిరి బిక్కిరి చేసే చిన్ని చెల్లాయి లా
సుకుమారంగా చిన్ని చిన్ని చినుకులతో మొదలైనా
జడివానలా వర్షిస్తుంది ఓ కలువ కన్నుల నీలి మబ్బు.

చినుకు చినుకు గా కురుస్తున్న వర్షంలో తడిసిన మట్టి
తాలూకు అలవాటైన పరిమళం మరుగు పడిన
జ్ఞాపకాల జాజి దండలని సుతారంగా మెదుపుతుంది.

వర్షం వెలిసిన ఓ సాయంత్రాన తడిసిన దబ్బచెట్టు నీడలో
జీరాడే పచ్చని పట్టు పరికిణీ కుచ్చిళ్ళతో పరాకుగా నిల్చిన
పదిహేనేళ్ళ నాటి పరిచయమైన రూపం నవ్వుతూ పలుకరిస్తుంది.

-- వైదేహీ శశిధర్

వంగూరి ఫౌండేషన్ వ్యయనామ సంవత్సర ఉగాది పోటీలో
రెండవ బహుమతి పొందిన కవిత.

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

## DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

# మెఱుపులు: మానవతాభివృద్ధి - ధ్యేయములు

- వేమూరి రామనాథం

ఈ సహస్రాబ్ది మొదలైన తరుణంలో అతి ఉత్సాహంతో యునైటెడ్ నేషన్సు సభ్యులైన 191 దేశాల ప్రభుత్వాలు కొన్ని నూతన అభివృద్ధి -ధ్యేయాలను సర్వ - అంగీకారంతో నిశ్చయించాయి. నాటి ముఖ్యోద్దేశం వెనుకబడియున్న దేశాలు ముందంజ వేయవలెనని, వెనుక బడియున్న ప్రజావర్గాల భౌతిక, ఆర్థికసౌకర్యాలు మెఱుగు చెందవలెనని. ఉదాహరణకు, గర్భదారిద్ర్యంలో ఉన్నవారి సంఖ్య 2015 కు సగం వఱకు పడేటట్లు, శిశుమరణాలు 2/3 గా తగ్గించునట్లు, ప్రాథమిక విద్య నూరుపాళ్ళుగా చేసేట్లు, ఉత్సాహవంతమైన ధ్యేయాలు ప్రకటించారు.

ఆ 15 ఏళ్ళ పుణ్యకాలంలో మూడవవంతు ఇప్పటికి గడిచింది. ఆధ్యేయాల దృష్ట్యా మన అభివృద్ధి యెలా ఉన్నది అని యు.ఎన్.డి.పి (యునైటెడ్ నేషన్సు డెవలప్ మెంటు ప్రోగ్రాం) సంస్థ యిటీవల పరిశీలించి, ప్రస్తుతం జరుగుతున్న వృద్ధిపరిధులకు విచారం వ్యక్తం చేసింది.

అనేక బాధాకరమైన వివరాలలో కొన్ని ఉదాహరణ ప్రాయమైనవివి:

2015 నాటికి - ఇప్పటి అభివృద్ధి పరుగులను బట్టి - 827 మిలియన్ల ఇంకా అతిదర్రిద్రస్థితిలో ఉంటారు. అంగీకరించబడిన ధ్యేయానికి 380 మిలియన్ల కొఱత! వీరు కాక 1.7 బిలియన్ల చాల తక్కువ దైనిక ఆదాయం మీద ఆధారపడి యుంటారు.

శిశుమరణాలు - ప్రస్తుత అంకుశాలను బట్టి చూస్తే - అనుకొన్న దాని కన్న 30ఏళ్ళ తరవాత గాని వలసినంతగా తగ్గేట్లు లేవు. ఈ విచారకరమైన దురదృష్టం తొలగించవలెనని ప్రపంచ దేశాలన్ని నిశ్చయించిన సంఖ్యలో 41 మిలియన్ల లోటు కనపడుతున్నది.

సర్వజనులకు ప్రాథమిక విద్య యీయవలెనన్న ఆదర్శంలో 2015 లో 47 మిలియన్ల కొఱత ఉండేట్లు ఉంది.

పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన భౌతిక వాతావరణం కలిగించ వలెనన్న ధ్యేయంలో కూడ లోటు కనబడుతోంది. నేటి పరిస్థితుల లెక్కను 2015లో కూడ 210 మిలియన్లకు మంచి నీటి సదుపాయం కొఱత ఉంటుంది. రెండు బిలియన్లకు పైగా - అనగా ప్రపంచ జనాభాలో మూడవవంతు - సరియైన వైద్య వాతావరణం (sanitation) లేని దుస్థితిలో ఉంటాయి.

ఈ పరిస్థితులను పరిశీలించే ముందు ఒక ముఖ్యమైన గమనికను మనసులో ఉంచుకోవాలి. ఒక దేశం యొక్క సగటు ఆదాయం బట్టి అందలి ప్రజలందఱు ఆమట్టులో ఉన్నారని అనుకొనలేము. అన్ని దేశాలలోను వర్గాలమధ్య ఆదాయం, ఆస్తి భేదాలు ఏ కొంతగానో ఉంటాయి, కానీ కొన్ని దేశాలలో - ముఖ్యంగా వెనుకబడిన దేశాలలో ఈ వ్యత్యాసాలు చాల దారుణంగా ఉన్నాయి. రోజు రోజు పెరుగుతున్నాయి కూడా. ప్రపంచం మొత్తం మీద చూస్తే, ప్రపంచ మొత్తం ఆదాయంలో 5 శాతము మాత్రమే నిరుపేదలకు దక్కుతోంది - జనాభాలో 40 శాతం ఉన్న ప్రజాసందోహానికి. కొంత అభివృద్ధి చెందిన ప్రతిదేశంలోను ప్రజలందఱు పేదరికం నుండి బైట పడ్డారని కూడ నిశ్చయంగా చెప్పలేము. ఉదాహరణకు, కొంత ఆర్థికాభివృద్ధి గడించిన బ్రెజీలులోని నిరుపేదలు 10శాతము యొక్క ఆర్థిక పరిస్థితి, ఇంకా చాల తక్కువ అభివృద్ధిలో కొట్టుకుంటున్న వియట్నాంలోని 10 శాతము క్రింద అంతస్తు వారి పరిస్థితికన్న దీనంగా ఉన్నదని యు.యన్.డి.పి. వారి అంచెనాల వల్ల తెలుస్తున్నది.

సహస్రాబ్ది ధ్యేయాలను అందుకోటానికి ధనవంతమైన దేశాలు మిగతవారికి ఆర్థిక సహాయం ఇస్తున్నారు, నిజమే. అయితే దాని నిజస్వరూపం ఎలాఉన్నది అన్న ప్రశ్నను యు.యన్.డి.పి. వారు వివిధరంగాలలో పరిశీలించి, సూచించిన సమాలోచనం చూతాం. వెనుక బడ్డ దేశాలలో అతిప్రధానమైన వృత్తి, ప్రజలకు పని యెక్కువగా కల్పించితే రంగం, వ్యవసాయం, సహాయదాతలైన దేశాలు వెనుకబడ్డ దేశాల వ్యవసాయ అభివృద్ధి కోసం సుమారు ఏడాదికి ఒక బిలియన్ డాలర్లు సాయం చేస్తున్నారు, కాని తమ దేశాలలో తమ వ్యవసాయ - ఉత్పత్తులకు రోజుకు ఒక బిలియన్ డాలర్ల చొప్పున ధన సహాయం మొదలైనవి - సబ్సిడీస్ - రూపిస్తున్నారు. అనగా వెనుకబడిన దేశాల యొక్క "పోటీ సౌకర్యాలను" రూపుమాపుతున్నారన్నమాట. ఒక చేతితో కొంచెం సాయం ఇచ్చినా, రెండు చేతులతోను అంతకు ఎన్నో రెట్లు మించిన పోటీ - అవరోధాలు నిర్మిస్తున్నారన్న మాట. యు.యన్. డి.పి. వారి అంచనాల ప్రకారం ధనిక దేశాలలోని వ్యవసాయ స్వసం రక్షక పథకాలు వెనుకబడ్డదేశాలకు సాలీనా సుమారు 72 బిలియన్ డాలర్ల దెబ్బగా పరిణమిస్తున్నాయి - ఈ మొత్తం ప్రభుత్వాలు అందజేసిన మొత్తం ధన సహాయానికి సమానంగా ఉన్నదట!

మఱొక ముఖ్య విషయం గమనార్హమైనది ఉంది. కేవలం ఆర్థిక అభివృద్ధి వల్ల దేశంలోని ప్రజ ఆనందకరమైన జీవితాలు గడుపుతారనుకొనటం పొరపాటు. వారి ఆరోగ్య పరిస్థితులు - ముఖ్యంగా sanitation, ఆసుపత్రి సౌకర్యాలు - తమ ధనిక


Make every moment precious.
SONA
JEWELERS
GIA Gemological Institute of America
TACORI
6, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

స్థితినితలదన్నేవిషయం ఇవి విషాదకరంగా ఉంటే జేబులో ఎంత డబ్బు మ్రోగుతేయేమి, జీవితం సుఖంగా నడవదుగదా. ఇండియాయే ఈ సందర్భంలో చక్కని ఉదాహరణ. అక్కడ ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లను గురించియే దినపత్రిక చూసినా, ఆశ్చర్యం, దానిని మించిన విచారం కలుగుతుంది. చాల చోట్ల ఎక్సురే మొదలైన యంత్రాలు, వాటికి వలసిన పరికరాలు, ఫిల్ములు మొదలైనవి కఱవు అవుతున్నాయి. ఆసుపత్రులలో బీదలకు అందుబాటులో ఉండవలసిన మంచాల సంఖ్య చాల తక్కువగా ఉంది.

ఇంకొక రంగం తీసికొందాం. శిశువుల, చిన్నపిల్లల మరణాలు తగ్గించవలెనన్న నూతన సహస్రాబ్ది ధ్యేయంలో ఒక ముఖ్యభాగం ఏమంటే మగ, ఆడవారికందఱకు సమానంగా ధ్యేయంవర్తించవలెనని. ఇండియాలో 1-5 ఏళ్ళ మధ్య పిల్లలలో మరణములు ఆడపిల్లలలో మగపిల్లలో కన్న 50 శాతం ఎక్కువ అని యు.యన్.డి.పి వారు తెలియజేస్తున్నారు. ఇండియాలో మానవతా వికాసం విజృంభించవలెనంటే, యీ వ్యత్యాసం తొలగించి, బాలబాలిక లిర్వురు సమానంగా మరణాలకు తప్పనిసరి పరిస్థితులలో గురి కావాలి. ఈవిషయంలో లైంగిక వ్యత్యాసం సహింపరానిది.

ఆర్థిక - అభివృద్ధి దేశప్రజలో విశాలంగా పంచుకొనబడక పోతే, పేదవారు, నిరుద్యోగులు, క్రమంగా అసమంజసమైన రాజకీయ కార్యక్రమాలకు, అశాంతి ప్రోరకమయిన దుడుకుతనానికి ఎర అవుతారు. ఈనాడు "దౌర్జన్యం" - టెర్రరిజమ్" అన్న రాక్షసిని గుఱించి మనం వింటూ ఉన్నాం గదా - అనేక దేశాలలో, మనం ఒకప్పుడు తలచని ప్రదేశాలలో కూడ. దీనికి అనేక కారణాలు - రాజకీయ మైనవి - ఉండవచ్చును; కాని ప్రజలలో అశాంతి పెరిగిన కొలది యీ రాక్షసత్వానికి ఊపిరి వస్తుంది. సహజంగా దౌర్జన్య కారులు కాని వారు కూడ క్రమంగా దుర్భర జీవన పరిస్థితుల మూలంగా, దేశంలోని ఆర్థికవ్యత్యాసాల బరువు వలన, ఆవలలో చిక్కుకుంటారు. అది తొలగించటానికి "సైన్యం" తాత్కాలిక పరికరమే. దీర్ఘకాలంలో అది సమసి పోవాలంటే, ముఖ్య పరికరం బీదల ఆర్థిక స్థితి, బ్రదుకునకు కావలసిన వాతావరణం, సరియైన మార్గంలో వృద్ధి అయేట్లు చూడాలి.

ఈ పరిణామం సక్రమంగా సాధ్యం కానప్పుడు కొన్ని దేశాలలో ఏండ్లతరబడిగా అంతఃకలహాలు వివిధవర్గాల మధ్య రేగుతూ ఉన్నాయి. అతి స్పష్టమయిన ఉదాహరణ సుడాన్‌లో దొరుకుతుంది. అక్కడి డార్ఫర్ ప్రాంతంలో ఒక తెగకు (మతానికి)చెందిన జనులను నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వబలం వెనుక పెట్టుకునే ఏండ్ల తరబడిగా పీడించడం జరుగుతోంది. ఆ పీడితప్రజ దిక్కులేని దశలో ఎడారిలో తలదాచుకునే నీడ కూడ లేకుండా పలమటిస్తున్నారు.

కొన్ని దేశాలలో ఇంత దారుణంగా కాక పోయినా వివిధ వర్గాల మధ్య అంతుదొరకని కొట్లాటలు ఎన్నాళ్ళుగానో జరుగు తున్నాయి. చక్కని ఉదాహరణం శ్రీలంక. ప్రభుత్వం తమ చేతిలో గల సింఘలీస్ జనులకు, ఉత్తరాన ఎక్కువగా నివసించే తమిళ ప్రజకు ఆయుధసహితమైన సంగ్రామం ఎన్నియేళ్ళుగానో జరుగుతున్నది. దేశం యొక్క ధనసంపద వృద్ధి అవుతున్నదన్న మాటకు ఎంత విలువ ఉంటుంది, ప్రజలో సామరస్యం, శాంతి, భద్రత కొఱవడినప్పుడు!

వెనుకటి సోవియట్ యూనియన్ నుండి విడిపోయిన కొన్ని దక్షిణ ప్రాంతాలలో కూడ మధ్యమధ్య ప్రజలలో అంతఃకలహాలు రేగుతుండటం మనం గమనిస్తున్నాం.

నేపాల్‌లో కొన్ని సంవత్సరాలుగా కొందఱు ప్రజ ప్రభుత్వాని కెదురుగా రేగటం, అక్కడి ప్రభువు అక్రమపాలకుడని చాలమంది విమర్శించటం, మనం వింటూనే ఉన్నాం.

మన దేశంలోనే ఆంధ్రప్రదేశ్ లో అక్కడక్కడ నక్సలైటుల అశాంతి చర్యలు మనకు చిరపరిచితములే.

ఇలాంటి స్పర్థలు దేశంలో ఉన్నంతకాలం, మానవ జీవనానికి శాంతి, సౌఖ్యం ఉండగలదా?

యు.యన్.డి.పి. వారు తమ హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్టు ప్రచురించుట మొదలు పెట్టిన నాటినుండి - 1990 నుండి నేటికి 18 దేశాలలో మానవతాభివృద్ధి సూచి (human develpment index) క్రిందకు దిగింది, అనగా క్షీణించింది అన్న మాట. ఇందులో 12 సహారాకు క్రింద ఉన్న దేశాలు, మిగత ఆరు వెనుక సోవియట్ యూనియన్ గానున్న నేటి విడివిడి దేశాలు. దీనికి ఒక ముఖ్యకారణం ఆదేశాలలో HIV/AIDS వ్యాధి. ఉదాహరణకు ఇది సౌత్ ఆఫ్రికా వంటి కొంత అభివృద్ధి గల దేశంలోను, రష్యన్ ఫెడరేషన్‌లోను, టజీకిస్థాన్ లోను, యూక్రైన్ లోను, చాల దారుణంగా విజృంభించి మానవతా సౌభాగ్యం కుంటువడ జేస్తోంది.

ఈ సూక్ష్మ చర్చ యొక్క నీతి యేమంటే, ప్రపంచంలోని దేశాలన్నీ తీర్మానించిన విధంగా మానవతాభివృద్ధి ఎన్నో ప్రాంతాలలో లభ్యం కావటం లేదు. కేవలం ధన సౌభాగ్యం ఉన్నా, మానవ జీవన విధానంలో ఎగుడుదిగుడులు తీవ్రంగానే ఉంటున్నాయి.

చెప్పనక్కరలేదు గాని, ఒక అవసరమైన తుదిమాట ధన సౌభాగ్యం కన్న మానవశ్రేయస్సు ముఖ్యం; మొదటిది రెండవదానికి మార్గం కావాలి కాని, దాని వ్యామోహంలో రెండవదానిపై ప్రభుత్వము, ప్రజ తక్కువ చూపు చూడరాదు. దుష్ఫలితాలు క్రమంగా బుస్సుమనక మానవు.

# Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**





***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult*  *Well Visits*  *Immunizations*  *Sick Visits*
*School Physicals*  *Sports Physicals*  *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate





**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

## హరి కథ - తెలుగు నాట దాని ప్రాముఖ్యత

- రాధిక శాస్త్రి, Upper Macungie , PA

హరి కథ అనే పదానికి హరి యొక్క లేక హరి గురించిన (షష్ఠీ లేక సప్తమీ తత్పురుష సమాసం) కథ అని నిర్వచనం. మన దేవాలయాలు ఆర్యసంస్కృతి, సాంప్రదాయాలకు కేంద్ర స్థానాలుగా ఉండేవి. పూర్వకాలంలో, ముఖ్యంగా గ్రామీణులకు విద్యావకాశాలులేక, విద్య యొక్క ప్రాముఖ్యత, గుర్తింపు ఎరగని అమాయక ప్రజానీకానికి మన ప్రాచీన సంస్కృతీ సంప్రదాయలను, ఇతి హాస పురాణాలనేకాలను, తెలియపరచడానికి ఏర్పడిన వివిధ ప్రక్రియలు. పురాణ శ్రవణం, వీధి నాటకాలు, భామా కలాపం, గొల్ల కలాపం, హరి కథ - ఇలా అనేక రూపాలలో మన ప్రాచీన ధర్మాలను, నీతిని సులభ శైలిలో ప్రజలకు ప్రచారం చేశారు మన పూర్వీకులు. వీటిలో హరి కథ అనబడే ప్రక్రియ ఒక రకపు పురాణ, ఇతి హాస యుక్తమైన కథనం. శ్రీహరిని గూర్చిన కథలు హరి కథలనబడతాయి. హరి కథ అనే పేరుతో మరే కథలు చెప్పినా అవి తదితర కథలవ గలవేమో గాని హరి కథలు మాత్రం కావు. భాగవత పురాణ కథలే హరి కథలు గా పేరొందాయి. భాగవతం అనే పదానికి నాచిన్నతనంలో మా తెలుగు మాష్టారు (గుండు మాష్టారు అనే వాళ్ళం. వారే నాకు 'అచ్చరాలు రాని బుచ్చితల్లి' అని బిరుదిచ్చి దీవించారు!) చెప్పిన నిర్వచనం ఇంకాగుర్తుంది. 'భా'-భక్తి; 'గ'-జ్ఞానం; 'వ'-వైరాగ్యం; 'త'-తత్వం; 'ము'-ముక్తి -అనగా భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్వ, ముక్తులను బోధించేది భాగవతం.

ఆదిభట్ల నారాయణదాసు గారు హరి కథ పితామహుడు. ఈ హరి కథ అనే ప్రక్రియకు ఆయన బీజం నాటి మహా వృక్షంగా రూపొందించి తెలుగు ప్రజలకు ఎనలేని సేవ చేసి తరించిన పుణ్య మూర్తి. హరి కథ చెప్పడం ఒక కళ. అన్ని విద్యలలాగే అది కూడా సాధన, నేర్పు, ఓర్పులతో కూడిన కళ. హరి దాసుకు భాగవత పురాణం క్షుణ్ణంగా తెలిసి ఉండాలి. సమయస్ఫూర్తి, నేర్పరితనం, నాట్య, సంగీత కళలలో కొద్దిగానైనా ప్రవేశం, వినసొంపైన కంఠం, హాస్య, శృంగార రసాలు మోతాదు మించకుండా శ్రోతలను రంజింపచేయగల చాతుర్యం ఉండాలి. ఈ లక్షణాలన్నిటినీ సమపాళ్ళలో రంగరించి కథ చెప్పినప్పుడే హరి కథ రక్తి కడుతుంది. ఇది పాతికేళ్ళకిందట ముచ్చట. హరిదాసు శ్రీ వీరగంధం వెంకట సుబ్బారావు గారు 'తానా' వారి ఆహ్వానంపై వచ్చారు. అలా వచ్చే కళా కారులు దేశంలో నలుమూలలు తిరిగి వారి ప్రావీణ్యతను చూపి నాలుగు రాళ్ళు సంపాదించుకోవాలనే తపన పరిపాటే. మా ఇంట్లో వారికి ఆతిధ్యమిచ్చి కథ ఏర్పాటు చేశాం. హరి దాసు గారిలా అన్నారు మాతో - తన దగ్గరకు ఒక పాలేరు కొడుకును తీసుకువచ్చి "వీడికి పొలం పనులబ్బడం లేదు బాబు గారు. హరికథ నేర్పిం చండి, బ్రతుకు తెరువుకి" అని. దాసు గారు నివ్వెరపడి నోట మాట రాలేదన్నా మనం అచ్చెరువొందం. వ్యవసాయపు పనులకన్నా హరికథ నేర్చుకుని చెప్పడం సులభమైన విద్యలా అనిపించింది పాపం పాలేరుకు!

మన తెలుగు కళా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీమతి జయంతి సావిత్రిగారు గజేంద్ర మోక్షం ఇతి వృత్తంగా హరి కథ చెప్పడం జరిగింది. వారు తిరుపతి దేవస్థానంలో హరి కథా విభాగంలో భాగవతారిణిగా పని చేస్తున్నారు, ప్రస్తుతం. ఉచ్చారణ, సంగీత జ్ఞానం, సమయస్ఫూర్తి, కథ చెప్పడంలో నేర్పు కలిగి కథను రక్తి కట్టించారు. గజేంద్ర మోక్షం పురాణ కథను గురించి తెలియని తెలుగువారరుదు. ఆబాల గోపాలం ఏదో ఒక సందర్భంలో తమ చిన్న నాట విన్న కథే ఇది. అయినా విన్న, లేక చదువుతున్న ప్రతిసారి ఒక వినూత్న అనుభూతి, ఆనందం స్ఫురిస్తుంది. అదే రసానుభూతిని భాగవతపరంగా విశ్లేష చేసే నా ఈ స్వల్ప సాహసమే ప్రస్తుతాంశం. బమ్మెర పోతన గారు వ్యాస కృత సంస్కృత భాగతాన్ని తెనిగించి తెలుగు వారి నోట ఏదో ఒక భాగవత పద్యాన్ని నిత్య జీవితంలో నోరారా, మనసారా చదువుకుని, శ్రీ హరి గుణాలను కీర్తించుకునేలా చేసిన చరితార్ధుడు. గజేంద్ర మోక్ష కథా ప్రారంభంలో పరోక్షంగా "హరి కథ' అంటే నిర్వచనం ఇస్తాడాయన.

ఏ కథలందు పుణ్య శ్లోకుడు హరి చెప్పబడును సూరి జనము చే ఆకథలు పుణ్య కథలని, యాకర్ణింపుదురు పెద్దలతి హర్షమునన్.

ఏ కథలందు శ్రీమన్నారాయణుడు పండితులచే కీర్తింపబడునో వాటిని పుణ్య కథ లని పెద్దలు సంతోషంతో వింటారుట. పోతన గారు సహజ కవి. వ్యాస భాగవతమును తెనిగించినప్పటికీ, కొన్ని సందర్భాలలో కుదించి, కొన్ని చోట్ల మూలానికి మించి విపులీకరించి, మరి కొన్ని సందర్భాలలో మూలంలో లేని అంశాలను (ఉదాహరణ - సత్యభామ సంగ్రామాన్ని (నరకాసుర వధ ) సోమనాధుని ఉత్తర హరి వంశం నుండి) కథా వస్తువుగా తీసుకుని, కొత్త మెరుగులు దిద్ది, వినూత్న రచనగా, స్వతంత్ర రచనగా రూపొందించిన మహాకవి. అంతే కాదు. పోతన గారు రసిక జనానికి ఒక ప్రతిజ్ఞ చేసి దానిని శ్లాఘనీయంగా నిర్వహించి కీర్తి పొందాడు. పాఠకులకు కొందరికి తెలుగు ప్రీతి; మరి కొందరకు సంస్కృతంపై మక్కువ. మరొక తెగ వారికి రెండింటిపై మమకారం. నేనందరినీ మెప్పిస్తూ నాభాగవత రచన చేస్తానన్నాడు!

కొందరకు తెలుగు గుణమగు, కొందరకు సంస్కృతంబు గుణమగు, రెండున్

కొందరకు గుణములగు నే, నందరమెప్పింతు కృతుల నయ్యె యెడలన్.

పోతన శ్రీరామ భక్తుడు. శివ కేశవులయందు సమాన భక్తి తత్పరుడు. ఈ విషయం పోతన వ్రాసిన 'చేతులారంగ శివుని పూజింపడేని, నోరు నొవ్వంగ హరి కీర్తి నుడు వడేని...'అనే పద్యమే తార్కాణం. శ్రీరామ చంద్రుని దర్శనానుభూతిని పొందిన భాగ్య శాలి.

"భాగవతము తెలిసి పలుకుట కష్టంబు, శూలికైన, తమ్మి చూలికైన,

విబుధ జనుల వలన విన్నంత కన్నంత, తెలియ వచ్చినంత తేట పరతు"

భగవత్కృప లేక శివ, బ్రహ్మలకు కూడ హరిని గూర్చి చెప్పడం దుర్లభం. పండితులవలన విన్నది, తెలిసినది, చూసినది తేట తెల్లంగా చెప్తా నంటాడు. ఈ 'కన్నంత' పద ప్రయోగం ద్వారా పోతన శ్రీరామ సాక్షాత్కారానుభూతి కల్గిన వాడని తెలుస్తోంది. నన్నయ, తిక్కన మొదలగు కవులు భారతం మొదలగు గ్రంధాలను తెనిగించి భాగవతాన్ని మాత్రం వదిలి పెట్టారు. ఇది తన పూర్వ పుణ్యమని తలుస్తూ భాగవతాన్ని తెనిగించి పునర్జన్మ లేకుండా తన జన్మ సఫలం చేసుకుంటానంటాడు. దీనిని బట్టి చూస్తే భాగవత పురాణం గొప్పతనం తెలుస్తుంది. జన్మ రాహిత్యం, ముక్తి కోరు ముముక్షువులు చదివి తరించే గ్రంథం శ్రీమద్భాగవతం.

గజేంద్రమోక్షం కథ ఇద్దరి శాపగ్రస్తుల మధ్య జరిగిన ఘోర సంగ్రామం. మకరి - శాప గ్రస్తుడైన హూహూ నామ గంధర్వుడు. గజేంద్రుడు పూర్వ జన్మలో ఇంద్రద్యుమ్నుడనే రాజు. వైష్ణవ భక్తుడు. ఒక నాడు, భక్తి పారవశ్యంలో ఇంటికి అతిథిగా వచ్చిన అగస్త్య మునిని పూజింపక, కరిగా (ఏనుగు) జన్మించమని శపింప బడతాడు. ఒక నాడా గజ రాజు భార్యలతో గూడి వన విహారం చేస్తూ మార్గం తప్పి దప్పికతో తిరుగుతూండగా ఒక కొలను కనిపిస్తుంది. దాహం తీరిన తర్వాత వేదండ కోటి అందులో జల క్రీడా వినోదంలో ఉండగా హటాత్తుగా గజేంద్రుని ముందు రెండు కాళ్లను పట్టి బంధించాడు, మకరేంద్రుడు. కరి, మకరుల మధ్య వెయ్యి సంవత్స రాలు పోరాటం జరిగిందిట! గజ రాజయిన తమ పతిని అట్టి విషమ పరిస్థితిలో విడిచిపోవ కాళ్ళాడక చూస్తూ ఉండిపోయాయట, గజ రాజు లలనాంగనలు. శక్తి క్షీణించి, పోరాడే బలంతగ్గి పోయి, అహంకారం అణగారినపుడు, పూర్వ పుణ్య జ్ఞాన సంపత్తి వలన అనేకాలోచనలతో మధన పడతాడు.

"ఏ రూపంబున దీని గెల్తు? నిట మీదేవెంట జింతింతు ... " అంటూ. 'దశ లక్ష కోటి ధరణీ నాథుడనైన నేను అరణ్యంలో సుఖంగా ఉండక ఇక్కడ కెందుకు వచ్చాను. ఏదో భయంగా ఉంద' ని వాపోతాడు. సంకట సమయంలో శ్రీహరిని అనేక విధాల స్తుతిస్తాడు.

'ఎవ్వనిచే జనించు, జగమెవ్వనిలోపలనుండు లీనమై ...... వాని నాత్మ బహు నీశ్వరునే శరణంబు వేడెదన్'

దైవం ఏదో రూపంలో ఉందని తలపోస్తూ - లోకంబులు, లోకేశులు, లోకస్తులు తెగిన తుది నలోకంబగు పెం జీకటి కవ్వల నెవ్వం డేకాకృతి వెలుగు నతని నే సేవింతున్' వాపోతాడు.

భగవంతుని ప్రార్థిస్తున్నాడే కానీ లోపల సంపూర్ణ విశ్వాసం లేదు . సందేహం కూడా ఉంది లోపల. "కలడందురు దీనులఎడ, కలడందురు పరమయోగి గణములపాలన్ కలడందురన్ని దెసలను, కలడు కలండనెడివాడు కలడో లేడో."

"వినుదట జీవుల మాటలు, చనుదట చనరాని చోట్ల శరణార్థుల కో

యనుదట పిలిచిన సర్వము గనుదట, సందేహమయ్యె కరుణా వార్ధీ"

పరి పూర్ణ శరణాగతి కల్గి సందేహ నివృత్తి కలిగినప్పుడు "నీవే తప్ప నితః పరంబెరుగ మన్నింపన్ తగున్ దీనునిన్

రావే ఈశ్వర, కావవే వరద! సం రక్షింపు భద్రాత్మకా" అని సంపూర్ణ శరణాగతితో మొర పెట్టిన తక్షణమే

"విశ్వ మయుడు విభుడు, విష్ణుండు జిష్ణుండు, భక్తి యుతున కడ్డ పడ దలంచె"

గజ రాజు గోడు వినే సమయంలో శ్రీ హరి ఎలా, ఎక్కడ ఉన్నదీ పోతన అంటారీ విధంగా -

"అల వైకుంఠ పురంబులో నగరిలో నా మూల సౌధంబు దా

పల మందార వనాంతరామృత సరః ప్రాంతేందు కాంతోపలో

త్పల పర్యంక రమా వినోది యగు నాపన్న ప్రసన్నుండు వి

హ్వల నాగేం ద్రుడు పాహి పాహి యన గుయ్యాలించి

సంభ్రమంబియై"

వైకుంఠంలో పర్యంక రమా వినోదియై రస కేళిలో ఉన్నాడు, విష్ణు మూర్తి. అయినప్పటికీ గజేంద్రుడు 'పాహి, పాహి' అనగానే అతని కడ్డుపడి రక్షించ దలచాడు. పోతన గారీ పద్య రచన కుప్రక్రమించి, 'అల వైకుంఠ పురంబులో నగరిలో' అంటూ శ్రీ హరి చిరునామా, అప్పుడున్న పరిస్థితి వర్ణించ బోతే పోతన గారి కలం ముందుకు నడవ లేదట! అలాగే అర్థంతరంగా వదలి, రాముల వారి గుడి కెళ్ళి తిరిగి ఇంటికి వచ్చాడుట, వికల మనస్కుడై రచన ప్రారంభిద్దామని చూడగా పద్యం పూరింపబడి ఉందట!! శ్రీ రామ చంద్రుడే పోతన రూపంలో వచ్చి పద్యాన్ని పూర్తి చేశాడని అంటారు కొందరు.

గజేంద్రుని దీనాలాపంబు లాలకించి, కాంతా వినోదం నిలిపి, ఉన్న పాటున బయలు దేరాడుట, గగన మార్గంలో.

"సిరికిం జెప్పడు, శంఖ చక్ర యుగమున్ చేదోయి సంధింప, డే

పరి వారంబును జీర, డభ్రగపతిం బన్నింప; డాకర్ణికాం

తర ధమిల్లము జక్కనొత్తడు; వివాద ప్రోత్థిత శ్రీ కుచో

పరి చేలాంచలమైన వీడడు  గజ ప్రాణావనోత్సాహియై.

శ్రీ మహా లక్ష్మికి చెప్పలేదుట, ఎందుకంత హడావిడిగా లేచాడో. పోనీ భక్తుల నెవరినైనా రక్షించాలనే అభిప్రాయమైతే, శంఖం, చక్రం వంటి పరికరాలు చేపట్ట లేదు; తన వెంట పరివారాన్ని తీసుకు వెళ్ల లేదు, సహాయానికి. చెదిరిన జుట్టును సరి చేసుకోలేదట! మనం బయటకెక్కడికైనా వెళ్ళాలనుకుంటే అద్దంలో  కట్టూ, జుట్టు, బొట్టు అన్నీ చూసుకుని వెడతాం గదా.  లక్ష్మీ పతి గారు అవేమీ పట్టించుకోలేదుట.  రస కేళిలో ఉండి  రమా దేవి చీర చెంగును కూడా విడవ లేదుట. అంత సమయం లేదు, ఉన్న పాటున లేచి వెళ్ళిపోయాడు, భక్తుని రక్షించడానికి.  లక్ష్మీ దేవి తనలో స్వగతంగా అనుకుంటోంది -

తన వేం చేయు పదంబు పేర్కొన: డనాథస్త్రీ జనాలాపముల్
వినెనో, మ్రుచ్చులించిరో ఖలుల్ వేద ప్రపంచంబులన్,
దనుజానీకము దేవతా నగరిపై దండెత్తెనో, భక్తులం
గని చక్రాయుధు డేడి చూపు డని ధిక్కారించిరో దుర్జనుల్.

అమెరికాలో భర్తలకు ఎక్కడికి, ఎందుకు వెడుతున్నదీ చెప్పే అలవాటుండ వచ్చేమో గానీ, తన పతి గారికి అంత మాత్రం జ్ఞానం లేలేదని వాపోతూ, పతి దేవుని అవతార కథలను, తలుచుకుంటూ, విష్ణువుతో వెనక వెళ్ళిందట. పాపం తనకు వేరే మార్గం లేదు.  తన చీర చెంగు పట్టుకుని అలాగే వదలకుండా లేచాడు గదా.

తన వెంటన్ సిరి, లచ్చి వెంట నవరోధ వ్రాతమున్, దాని వె
న్కన్ పక్షీంద్రుడు, వాని పొంతను ధనుః కౌమోదకీ శంఖ చ
క్ర నికాయంబును, నారదుండు, ధ్వజినీ కాంతుండు రా వచ్చి రొ
య్యన వైకుంఠ పురంబనం గలుగు వా రాబాల గోపాలమున్.

లచ్చి వెనక ఖగ రాజు, శంఖ, చక్రాలు, విష్వక్సేనుడు, వైకుంఠంలో పిన్న, పెద్దలంతా నారదునితో సహా కదలి వెళ్ళారుట. శ్రీ హరి, మకరిని సంహా రించి గజేంద్రుని రక్షించడంతో గజేంద్ర మోక్షం కథ ముగింపు కొస్తుంది. త్యాగయ్య శ్రీ రామ చంద్రుని గూర్చి విలపిస్తూ,

ఖగ రాజు నీ ఆనతి విని వేగ చనలేదో, గగనానికి, ఇలకూ, బహు దూరం బని నాడో' అని వాపోతాడు. భక్త పరాయణుదైన శ్రీ హరికి వాహనం గాని, పరికరాలు గాని అవసరం లేదు గాని, బాధా క్రాంతుడైన భక్తునికి అటువంటి వివేక జ్ఞానం ఉండడం అరుదు కాబట్టి మనసు అనేక విధాల పరుగిడుతూంటుంది.

అన్న మాచార్యుడు "వినరో భాగ్యము విష్ణు  కథా" అంటారు. విష్ణు - కథ, ప్రస్తుత కథాంశమయిన హరికథ మానవాళికి ప్రగతి, గతి కావడంలో సందేహం లేదు.

రావే ఈశ్వర, కావవే వరద ... అనే పదం పరమ పదానికి సోపానం - తారక మంత్రం వంటిది.


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

# DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- **Affordable Quality Dental Care For Entire Family**
- **Special Courtesy For Patients Without Insurance**
- **Gentle Care for Sensitive Patients**
- **Personalized Care for All Ages**
- **Most Insurance Plans Accepted**
- **Senior Citizens Discount**

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

## కల ఇదనీ నిజమిదనీ తెలియదులే

--శ్రీనాథ్ జొన్నవిత్తుల

ప్రియమైన జానకీ

నిన్న అర్ధరాత్రికి ఇక్కడికి చేరుకున్నాను. ఎంత పెద్ద ఏర్‌పోర్టో! పదిగంటల సేపు ప్రయాణం చేసి అలసిపోయినా, బయటికి రాగానే ఆశ్చర్య పోవాల్సిందే. మన ఊళ్ళో లాగా ప్లేను దిగగానే పెద్ద లైనులు, క్యూలు ఏమీ లేవిక్కడ. అంతా చాలా అడ్వాన్స్‌డు వీళ్ళు. వీసా ఇచ్చినప్పుడు పాస్‌పోర్ట్‌లో కాగితం అతికించారే, దాంట్లోనే మైక్రోచిప్ ఉంటుందట; ప్లేను దిగుతూండగానే అది వాళ్ళు కంప్యూటర్లతో స్కాన్ చేసేసి మళ్ళీ - ఆపకుండా పంపించేస్తారు!

నా స్నేహితుడు మహేష్ ఏర్‌పోర్ట్ కొచ్చి తన ఇంటికి తీసుకెళ్ళాడు. హాయిగా మనవూరి భోజనమే వడ్డించాడు, తినేసి పడుకొని ఇప్పుడే లేచాను. ఇవాళ్ళ శనివారం కాబట్టి కొంచం తీరికగా లేవవచ్చు. సోమవారం నుంచీ పనిలో చేరాలి! వాళ్ళే క్వార్టర్స్ కూడా ఇస్తామన్నారు, దానిసంగతి కూడా చూడాలి. రాత్రికి మళ్ళీ ఈమైల్ చేస్తాను! ఇట్లు - కృష్ణ

-----------------------------------

ప్రియమైన కృష్ణా,

నీ ఈమెయిల్ వచ్చేదాకా నాకు ఏమి తోచకుండా ఉండింది. ఏం అంత ఆలస్యం!? నేనిక్కడ నీ ఈమెయిల్ కోసం ఎదురుచూస్తూ ఉంటానని మరచిపోయావా, అప్పుడే? అసలు అంత దూరం ఉద్యోగానికి వెళ్ళవలసిన అవసరం ఏమిటి? మనవూళ్ళోనూ ఉంది గదా మైక్రోసాఫ్ట్? నీకొచ్చిన గ్రేడ్స్ అవీ చూసి వాళ్ళు పిలిచి మరీ ఉద్యోగమిస్తామంటే వద్దని విదేశాలకి వెళ్ళకబోతేనే!? కాలేజిలో ఉన్నన్నాళ్ళూ మనం రోజూ కలుస్తూ ఉండే వాళ్ళం, కానీ చదువూ, పరీక్షలూ, వీటితోనే సమయ మంతా గడచిపోయేది. అదయిపోయిందనుకుంటే ఇప్పుడు ఈ గతేమిటి! నాకిదేం నచ్చలేదు. ఇట్లు - జానకి

-----------------------------------

కోప్పడకు జానకి, నాకు మాత్రం నిన్నువిడిచి వుండడం సరదానా?! కాని వృత్తిలో పైకెదగాలంటే మనవూళ్ళో ఉన్న చిన్న చిన్న ఆఫిస్సుల్లో పనిచేస్తే పనికిరాదు. ఇక్కడ మైక్రోసాఫ్ట్ వాళ్ళ కేంద్రం ఎంత పెద్దదనుకున్నావు! 6000 మంది పనిచేస్తారట. అసలు కాంపౌండ్‌లోకి అడుగు పెట్టగానే వేరే ప్రపంచంలోకి వెళ్ళిపోయినట్లుంటుంది. ఈ ఊరి సంగతయితే చెప్పనే అఖరలేదు! ఎక్కడ చూసినా ఎత్తయిన skyscrapers, విశాలమైన భవంతులు, షాపింగ్ మాల్స్ (వీటిని నువ్వొకసారి చూస్తే మనవూళ్ళో ఉన్న మాల్స్ ఎంత చిన్నవో నీకే తెలుస్తుంది) .

విదేశాలనుంచి వచ్చినవాళ్ళకి ఇక్కడ dormitories ఇస్తారు. ఇళ్ళుకూడా వుంటాయనుకో, కానీ నేనొక్కడినేగదా, అంత డబ్బు ఖర్చెందుకని వద్దనుకున్నాను. dormitories చాల మటుకు మన దేశం వాళ్ళూ, చైనావాళ్ళూ ఉన్నారు. కానీ చాలా మంది మన దేశం వాళ్ళకి ఈ భాష కూడ సరిగా మాట్లాడడం రాదు. చాలా యాక్సెంట్‌తో మాట్లాడతారు, ఇక్కడవాళ్ళకి అర్థంకూడా కాదు పాపం. మనకీ కొంత యాక్సంటుందనుకో, కానీ చిన్నప్పటినుంచీ అలవాటు కాబట్టి కాస్త పరవాలేదు. నీకుకూడా ఇక్కడికొస్తే ఏమీ ప్రాబ్లెం ఉండదులే!

ఎంతైనా, మనవాళ్ళతో కలసివుండడం కాస్త మంచిదే అయింది! ఇంటి కబుర్లు, మనవూరి sports కబుర్లూ అవీ చెప్పుకోవచ్చు. ఇక్కడా sports పిచ్చి బాగానే వుందిగాని వీళ్ళాడే ఆ-టలు నాకసలు అర్థమే అవ్వటల్లేదు! - కృష్ణ

-----------------------------------

డియర్ కృష్ణా,

ఏమిటంత తేలికగా "నువ్వుకూడా ఇక్కడికొస్తే" అంటున్నావు! అలా ఊరికే అంతతేలికగా ఏమీ రానమ్మ! మా నాన్నకి అసలే ఆ దేశమంటే గిట్టదు. వినే వాళ్ళు దొరికితే వదలకుండా పట్టుకుని దంచేస్తారు. ఒకప్పుడు మనదేశం ఎంతగొప్పదిగా వుండేది, ప్రపంచమంతటినుంచి ఇక్కడికి చదువులకీ, ఉద్యోగాలకీ వచ్చేవారు, ఇప్పుడిలా తయారై ఇక్కడివాళ్ళు విదేశాలకి వెళ్ళవలసిన గతి పట్టిందని. కానీ రోజంతా నా బాధ భరించలేక మొన్న మా అమ్మకూడా ఇదే మాట అందిలే! నువ్వుకూడా అక్కడేమైనా ఉద్యోగం దొరుకుతుందేమో చూసుకోమని. ఇక్కడ oracle లో ఉద్యోగాలకి ఇన్విటేషన్స్ వస్తున్నాయి. పని బాగా చేసేవాళ్ళని విదేశాలకి పంపిస్తారట. ఏమంటావు, ప్రయత్నం చేయనా? - జానకి

-----------------------------------

జానకీ,

గుడ్! అయితే తప్పకుండా వెళ్ళి ఇంటర్వ్యూ జాగ్రత్తగా చేసిరా. ఇక్కడ మా కంపెనీకి దగ్గరలోనే ఉంది oracle వాళ్ళ - ఆఫీసు - నువ్వుకూడ ఇక్కడికొస్తే హాయిగా మనిద్దరం కలిసే ఉండచ్చు.

ఇక్కడ అన్నీ బానే ఉన్నాయిగానీ ఎంతైనా వాళ్ళదేశం వాళ్ళకే మంచి అసైన్‌మెంట్స్ అన్నీ వస్తాయనుకుంటా! విదేశాలవాళ్ళయితే ఏదో ఇక్కడ రహస్యాలన్నీ తెలుసుకొని వెళ్ళిపోతారన్న భయమేమో, మరి. కొన్నేళ్ళు ఇక్కడుంటే గానీ నమ్మకం కుదరదేమో! ఆఫీసు బయటకూడా పెద్దగా మనతో కలవరు. ఒకవిధంగా చూస్తే వాళ్ళనీ మనం blame చెయ్యలేం .. చాలా మందికి అసలిక్కడి భాష కూడా సరిగ్గ మాట్లాడటం రాదు, పైగా వాళ్ళ పేర్లుకూడా

చిత్రంగా ఉంటాయి (ఇక్కడివాళ్ళకి) . మన అదృష్టం కొద్దీ ...లేక మన తలిదండ్రుల ముందుచూపు కొద్ది ) మన పేర్లు వీళ్ళకి పలికేట్టుగా తేలికగానే ఉన్నాయి ..

నిన్న మా బాస్ హరిగారు ఇంటికి భోజనానికి పిలిచారు. ఆయనా మన దేశం వాడే, కాని ఇక్కడికొచ్చి దాదాపు పాతికేళ్ళవుతోంది. బాగా కలసిపోయాడు ఈ దేశంలో. ఇక్కడమ్మాయిని కూడా పెళ్ళిచేసుకొన్నాడు. అమ్మాయి తల్లి దండ్రులకి ఈ సంబంధం అస్సలు నచ్చలేదట! (ఇక్కడవాళ్ళేదో చాలా అడ్వాన్సుడు అనుకుంటాము గాని, ఇక్కడా చిన్న ఊళ్ళనించి వచ్చిన వాళ్ళు కొంచం చాదస్తులే . వీలైనంత వరకూ ఈ సంబంధం చెడకొట్టడానికి ప్రయత్నించారట. కానీ తెలుగు సినిమాలలో చూపించేట్టు, నేను పెళ్ళంటూ చేసుకుంటే అతనినే చేసుకుంటానని పట్టుపట్టి ఒప్పించిందట! కానీ ఏం లాభం! కొన్నేళ్ళలోనే ఇద్దరికీ పడక డైవోర్స్ చేసేసుకున్నారు. వాళ్ళకొక అమ్మాయికూడా వుంది.. శైలజ. ఇప్పుడు వాళ్ళ నాన్నదగ్గరుంటూ ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతోంది. చాలా మంచిపిల్ల. మన దేశం గురించి చాలా ప్రశ్నలడిగింది. వాళ్ళ నాన్న చెప్పేవన్నీ నిజమో కాదో తెలుసుకోడానికి కాబోలు! మన దేశం గురించి నేనూ చాలా గొప్పగా చెప్పాను. ఒకప్పుడు మనదేశం అన్నిదేశాలకన్నా గొప్పదనీ, ఎన్నెన్నో scientific discoveries ఇక్కడే చేశారనీ, అన్ని చోట్లనుంచీ ఎంతోమంది విద్య కోసమూ, ధనంకోసమూ వచ్చి పోతూవుండేవారనీ చెప్పాను. శైలజ ఆశ్చర్యబోతు అలాగా? నిజంగానా? అంటూ నన్ను ప్రోత్సాహిస్తూ కూర్చుంది. హరిగారు బుద్ధ దేవుడిలా చిరునవ్వుతో చూస్తూ కూర్చున్నారు .. - కృష్ణ

---

డియర్ కృష్ణా,

ఇదిగో, ఇక్కడినుంచి వెళ్ళి నెలరోజులు గాలేదు, అప్పుడే అక్కడి అమ్మాయిలతో పెట్టుకుంటే నాకు కోపం వస్తుంది! అక్కడి ఆడవాళ్ళసంగతి మనకందరికీ తెలిసిందే.. మెత్తగా మాట్లాడి వలలో వేసుకుంటారు! మీ బాసుకి పట్టిన ఖర్మమే నీకూ పడుతుంది జాగ్రత్త! వాళ్ళ మాటలేమీ నమ్మకు!

ఇక్కడ ఇంటర్వ్యూ బాగా అయింది. ఇప్పుడే వాళ్ళదగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. గుడ్ న్యూస్!! నాకు ఉద్యోగం వచ్చింది! వచ్చే సోమవారమే చేరమంటున్నారు. అంతా సరిగ్గా జరిగితే త్వరలోనే అక్కడికి వచ్చేయవచ్చు! - జానకి

---

జానకీ, జానకీ, ఎందుకింత ఉడుకు! ఇంతమంచి జానకి ఉండగా, నాకు వీళ్ళవెంట పడాల్సిన గతేమిటీ! పిచ్చిపిచ్చి - ఆలోచనలేమీ పెట్టుకోకు! అయినా, నా బాసు కూతురితో పెట్టుకోడానికి నాకేమైనా పిచ్చా!

నిన్న మా గ్రూప్ అంతా కలిసి హరిగారితో బార్‌కి వెళ్ళాం. ఇప్పడిదాక చేస్తున్న ప్రాజెక్టు పూర్తి అయినందుకు చిన్న సెలబ్రేషన్ అన్నమాట. నేను ప్రాజెక్టు ఐపోవస్తోందనగా చేరాను గాని నన్ను కూడా కలుపుకున్నారు. హరిగారు ఒక రెండు మూడు డ్రింకుల తరవాత మాట్లాడటం మొదలుబెట్టారు. మొదట్లో అతనికి కూడా పెద్ద ప్రమోషన్స్ ఏమి ఇచ్చేవాళ్ళు కాదట. కొన్నేళ్ళ తరవాత, ముఖ్యంగా "పచ్చపత్రం" వచ్చాక, కంపెనీవాళ్ళకి కాస్త నమ్మకం పెరగడం మొదలయిందట. ఈ పచ్చపత్రం గురించి మిగతావాళ్ళు కూడా చెప్పడం మొదలుబెట్టారు. ఇదివస్తే చాలు, ఇక ఏమీ చింతలేకుండా హాయిగా ఉండవచ్చని! ఇది వచ్చాక మనం ఉద్యోగాలు మార్చగలమని తెలిసి కంపెనీవాళ్ళు మనకి అతిమర్యాదిచ్చి జాగ్రత్తగా చూసుకుంటారట! కానీ అది రావడానికి మూడేళ్ళదాకా పట్టవచ్చునట. మిగతావాళ్ళందరూ ఎప్పుడో అప్లయి చేసేశారట. నన్నుకూడా తొందరగా అప్లయి చెయ్యమని హరిగారు గట్టిగా చెప్పారు. రేపే దీనిసంగతి చూడాలి! - కృష్ణ

---

సారీ, కృష్ణ, ఈ సారి వ్రాయడం లేటైయింది. oracle చూడ్డానికి చాలా పెద్ద కంపెనీ. ౩౦౦౦ మంది పనిచేస్తారట ఈ కేంద్రంలో. నేనేదో క్లాసులో చాలా గొప్పదాన్ని అనుకునేదాన్ని. కాని ఇక్కడ పనిచెయ్యాలంటే చాలా నేర్చుకోవాలి. మా బాసు చాల మంచివారిలా వున్నారు. నాకంతా జాగ్రత్తగా చూపించి, ఏం కావాలన్నా నిరయంగా వచ్చి అడగమన్నారు. ఇక్కడందరూ రోజుకి పది పన్నెండు గంటలు పనిచేస్తారు. మా బాసయితే రోజూ రాత్రి పన్నెండింటిదాకా ఉంటాడట! ఎందుకంటే... రాత్రి పదిన్నరకి వాళ్ళ బాసు ఫోన్ చేస్తాడట! ఈపాటికి నీకర్థమయ్యే ఉంటుంది నా గొడవ.. వాళ్ళ బాసు ఈ దేశంలో లేడు, మీ పక్క బిల్డింగులో ఉన్నాడట!

పాపం నిన్న మా బాసుని చూస్తే జాలేసింది. వారం రోజులనుంచీ మా గ్రూపంతా కలసి చేసిన ప్రాజెక్టు పరదేశపు బాసుకి నచ్చలేదట. మళ్ళీ అంతా తిరిగి చెయ్యాలి. చాలా కోపంగా ఉన్నాడు. ఇదంతా చూస్తుంటే నాకూ అక్కడికి వచ్చేయ్యాలని వుంది, కృష్ణ. ఇక్కడచేసేదంతా చిన్న చిన్న పనులే. డిజైన్ అంతా అక్కడ చేసి ఇక్కడ మమ్మల్ని కూలీల్లాగా వాడుకుంటారు! - జానకి

---

జానకీ,

ఇక్కడ నాకుకూడా పని చాల ఎక్కువగా వుంది, జానకి. కానీ నీ ఈమైల్ చూసి నాకు కొంచెం నవ్వొచ్చింది. ఈ మాట నేనుముందే చెప్పానుగదా.. నువ్వు నమ్మలేదు. పరవాలేదులే, నీకే తెలిసొచ్చింది. నువ్వుకూడా వీలయినంత తొందరగా ఇక్కడికొచ్చే ప్రయత్నం చెయ్యి. నీ పాస్‌పోర్ట్ అవీ తెప్పించి అట్టేబెట్టుకో.

ఇప్పుడు మీ నాన్నగారేమంటున్నారు! ఈ కథ ఆయనకి

చెప్పావా! - కృష్ణ

----------------------------------

కృష్ణా,

నాన్నగారి సంగతి నీకు తెలుసుకదా! వాళ్ళని పట్టుకు తిట్టేసారు. నాన్న కొంచెం రేసిస్టులే. "ఈ కూలీవెధవలు... పోనీగదానని మనదేశం రానిచ్చి చదువుకోనిచ్చాం, అదే మనం చేసిన పొరపాటు! జాగ్రత్తగా మనం చేసేవన్నీ చూసి, నేర్చుకుని, ఇప్పుడు మనకే పాఠాలు చెప్పిస్తున్నారు" అంటారు. పాపం... వాళ్ళ నాన్న (అంటే తాతయ్య) ఒకప్పుడు IBM లో చాలా పెద్ద పదవిలో ఉండేవారట. ఇరవై అయిదేళ్ళు అదే కంపెనీలో ఉద్యోగం చేసేవారట. ఒక రోజు సడన్‌గా వార్త వచ్చిందట - వాళ్ళ కేంద్రం మొత్తం మూసేసి ఉద్యోగాలన్నీ ఇండియాకి పంపించారట! అప్పట్నించే మా నాన్నగారికి అసలు ఇండియన్సు అంటే గిట్టదు. కానీ ఏం చెయ్యగలరు, పాపం! ఒక పక్కన మన దేశం గొప్పతనం తగ్గిపోతూవుంటే, అక్కడ వాళ్ళ దేశం రోజురోజుకీ ఇంకా ఇంకా ముందుకెళ్ళి పోతోంది. ఇక వాళ్ళతో సమానత్వం పొందటం మనకి సాధ్యమయే పని కాదు. మనందరం ఇక పైకి రావాలంటే ఇండియా వెళ్ళక తప్పదు!

నాన్నగారికి అసలు అన్నిటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే.. మనం అసలు ఇంట్లో కూడా ఇంగ్లీషు మాట్లాడకుండా తెలుగే మాట్లాడతామని! ముద్దుగా వాళ్ళు పెట్టిన నా పేరు Jane కూడా తెలుగులో బాగా కలిసిపోవడానికి జానకిగా మార్చుకున్నాను! పాపం నేం చిన్నప్పుడు చాలా ప్రయత్నం చేశారు మా నాన్న - నన్ను Jane అనే పిలవటం, నాతో ఇంగ్లీషులోనే మాట్లాడటం. కానీ స్కూలికెళ్ళినప్పటి నుంచీ ఇక స్నేహితులందరితో తెలుగులోనే మాట్లాడటం అలవాటయ్యింది ..

ఏమైనా మంచికే అయ్యిందిలే! ఇప్పుడు నీతోబాటు నేనుకూడా హైదరాబాదు వచ్చేశాక అక్కడ ఏమీ కష్టం లేకుండా - భాష వచ్చేసే వుంటుంది. - జానకి

----------------------------------

నిజమే జానకీ, ఇక్కడి వాళ్ళు మనదేశంలో కన్నా చాలా అడ్వాన్స్‌డుగా ఉన్నారు. మీ నాన్న కబుర్లు వింటోంటే మా తాతయ్య చెప్పే కబుర్లు గుర్తుకు ఒస్తున్నాయి. ఆయన కూడా నన్ను Chris అనే ఎప్పుడూ పిలిచేవారు. ఆయనకి కాలేజీలో ఉండేరోజుల్లో ఒక తెలుగు అబ్బాయి - గోపాలం - రూమ్మేట్‌గా ఉండే వాడట. ఏదో చిన్న పల్లెటూర్నించి వచ్చి, పట్నంలో చదువుకుని టీచింగ్ అసిస్టెంట్‌గా వచ్చాడట. వాడి ఇంగ్లీషు అసలెవ్వరికీ అర్థమయ్యేది కాదట. ముఖ్యంగా వాడి యాక్సెంట్ ఎవరికీ అర్థంగాక వెళ్ళి ప్రిన్సిపాల్‌తో కంప్లెయింట్ కూడా చేసారట. అప్పుడు మా తాతయ్యే అతనికి కొంచం నెమ్మదిగా మాట్లాడాలని సలహా ఇచ్చి, వీలయినంతవరకూ అమెరికన్ యాక్సెంట్‌తో మాట్లాడటం నేర్పాడట ..

ఇప్పుడిక్కడ నాపరిస్తితి కొంచం గోపాలం లాగానే ఉంది. మన న్యూయార్క్ ఎంత పెద్దవూరని మనమనుకున్నా, హైదరాబాదుతో పోలిస్తే పల్లెటూరే కదా! ఆఫీసులో ఏమీ ఫరవాలేదు గాని బయట ఊరిలోకెడితే చాలా నెమ్మదిగా మాట్లడితేతప్ప నా తెలుగు ఎవరికీ అర్థం గాదు.. కానీ నెమ్మదిగా అలవాటవుతోందిలే.. ఇప్పుడు బాగానే వుంది.

ఎందుకైనా మంచిదీ, నువ్వు వీలయినంతమటుకు తెలుగు హైదరాబాదు యాక్సెంట్‌తో మాట్లాడటం ఇప్పడినించే నేర్చుకో! తెలుగు సినిమాలూ అవీ ఎలాగో చూస్తూనే వుంటావుగా (అసలు ఈ మధ్య ఇంగ్లీషు సినిమాలు చూసేట్టుగా ఉండట్లేదులే!, కాస్త ప్రయత్నం చేస్తే తేలికగానే వస్తుంది.. నిన్న మళ్ళీ మా బాస్ హరిగారి ఇంట్లో చిన్న పార్టీకి పిలిచాడు. (ఆయన పేరు నిజంగా Harryట, ఎవరో చెప్పారు; ఇక్కడ అటువంటి పర్సనల్ విషయాలు అడగరు, చెప్పరు. ఈ సారి ఆఫీసువాళ్ళెవ్వరినీ పిలవలేదు.. నన్నొక్కడినే. నేనంటే ఆయనకి ఎందుకో ఇష్టంగా ఉన్నట్లుంది. శైలజ కూడా అక్కడే వుంది పార్టీలో. ఇక్కడే పుట్టిపెరిగినా ఏమీ దురలవాట్లు లేవాపిల్లకి. హరిగారు, నేను, డ్రింక్స్ తీసుకున్నా శైలజ (అసలు పేరు Sally.. గోడమీద సర్టిఫికేట్ చూసాను) మాత్రం కోక్ మాత్రమే తీసుకుంది. భోజనాలయ్యాక పార్టీకి కారణం తేల్చారు - శైలజ పుట్టినరోజుట. అందరం హాపీ బర్తుడే పాట పాడినతరువాత కేక్ మీద కాండిల్స్ వూదేసి ముక్కలు కోసి అందరికీ ఇచ్చింది. ఈ కార్యక్రమం అయిపోగానే శైలజ మర్నాడు పరీక్షలకి చదువుకోవాలని వెళ్ళడానికి లేస్తే హరిగారే కాసేపు కూర్చోమని బలవంతం చేసారు. కొంచంసేపు కూర్చుని కబుర్లు చెప్పి వెళ్ళింది. ఇక నాకుకూడా మర్నాడు చాలా పనుందని హరిగారికి చెప్పి నేనూ బయలు దేరాను. - కృష్ణ

----------------------------------

కృష్ణా,

అసలు మీ హరిగారు వాళ్ళ అమ్మాయి పుట్టిన రోజుకి నిన్ను ఎందుకు, పిలవడం? వాళ్ళ స్నేహితులనో, చుట్టాలనో పిలుచు కోవాలిగానీ! ఇది నాకేమీ బాగా లేదు, కృష్ణా!

ఏదో కొంచం అమాయకుడిలా వున్నావుకాబట్టి వాళ్ళ అమ్మాయిని నీకంటగట్టాలని చూస్తున్నారనిపిస్తోంది. నువ్వు మాత్రం జాగ్రత్తగా వుండు! మళ్ళీ వాళ్ళింటికి పిలుస్తే ఏదో ఓ సాకు చెప్పి తప్పించుకో! నాకిదేమి నచ్చట్లేదు, చెపుతున్నా!

ఇక్కడ పని చాలా ఎక్కువగానే వుంది గాని ఏం పెద్ద తృప్తిగా లేకుండా వుంది. మనం కాలేజిలో చదివిన డిజైన్, థియరీ అంతా దండగ .. ఇక్కడ వీళ్ళుచేసేది ఏ హైస్కూల్ పిల్లాడో చేయవచ్చును. high level design అంతా హైదరాబాదులోనే

చేసేస్తారు. ఇంక రెండు మూడు నెలల్లో హైదరాబాదు వచ్చే ఛాన్స్ వస్తుంది - ఈ ప్రాజెక్టవ్వగానే. (అదే గనక రాకబోతే ఈ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేసి నీదగ్గరికి వచ్చేసి అక్కడే ఉద్యోగం వెతుక్కుంటా!. - జానకి

-----------------------------------

డియర్ జానకి,

నువ్వు మరీ ఇంతగా ఉడికితే ఎలాగు! చెప్పానుగదా, నాకు నువ్వుతప్ప మరెవ్వరూ అక్కరలేదని! పిచ్చిపిచ్చి అనుమానాలతో నువ్వు నీ మనసు పాడుచేసుకోకు!

మొన్న శనివారం క్రికెట్ మాచ్ చూడటానికి వెళ్ళాము. ఓ సారి చెప్పానే, ఇక్కడ స్పోర్ట్ పిచ్చి చాలా వుందని? ఈ క్రికెట్ పిచ్చి మిగతావాటన్నిటికంటే ఎక్కువ. చూడటానికి కొంచం మన బేస్‌బాల్ లాగా వుంటుంది గానీ చచ్చే బోరు! కానీ ఏదో వీళ్ళతో కలిసిపోవడానికి నచ్చినట్లు నటించాలి! నీదే అదృష్టం.. బేస్‌బాల్ చూడవచ్చు! మన yankees results అన్నీ ఇంటెర్నెట్లో చూస్తూనే ఉన్నాను గానీ, ఆటలు కూడా చూడగలిగితే ఎంత బాగుండేది. హరిగారింట్లో ఇంటర్నెట్ లో వస్తాయట .. నా బాధ చూసి కాబోలు, ఈ సారి పిలుస్తానులే అని చెప్పారు. నువ్వేమీ భయపడనక్కరలేదులే, శైలజకి ఇప్పుడు పరీక్షలు, రోజూ లైబ్రరీకి వెళ్ళి చదువుకుంటోంది.

ఇక్కడ పనికూడా చాలా ఎక్కువౌతున్నది. మళ్ళీ వీలుచూసుకుని వ్రాస్తాను. - కృష్ణ

-----------------------------------

డియర్ కృష్ణా,

రెండు వారాలవుతోంది నీదగ్గరనుంచి ఈమెయిల్ వచ్చి, అంత బిజీగా ఉన్నావా!? నాకూ ఇక్కడ పని ఎక్కువవడంతో తీరికగా కూర్చుని వ్రాసే సమయం దొరకటల్లేదు. ఆఫీసులోనైతే పర్సనల్ ఈమెయిల్ వ్రాయకూడదని రూలు పెట్టారు. అలసిపోయి ఇంటికొచ్చేసరికి త్వరగా భోంచేసి పడుకోవడమే అవుతోంది. నీకుకూడా అంతేనేమో పాపం.

ఇక్కడ మాకొక క్రొత్త మానేజర్ హైదరాబాద్ నుంచి వచ్చాడు. పాపం మా పాత మానేజర్ని తీసేసారు.. ప్రాజెక్టులు సరిగ్గా సమయానికి రావటలేదని. అందరికీ భయం భయంగా ఉంది. ఇప్పటివరకూ నాతో బాగానే ఉంటున్నాడు.. చూద్దాం, అంతగా ఉద్యోగంలోంచి తీసేస్తే వేరే ఉద్యోగం చూసుకుంటాను. - జానకి

-----------------------------------

డియర్ కృష్ణా,

అనుకున్నంత పనీ అయ్యింది .. ఇక్కడ డివిజన్ అంతా మూసేసారు. నష్టాలు చాలా వస్తున్నాయట, ఈ ఉద్యోగాలన్నీ చైనాలో ఒక క్రొత్త కేంద్రం తెరిచి అక్కడ చేయిస్తారట. నిజంగా మీ హైదరాబాదు వాళ్ళు చాలా గట్టివారే. ఈ గ్లోబలైజేషన్ వచ్చినప్పటినుంచీ అమెరికాలాంటి దేశాలలో కష్టాలు పెరుగుతున్నాయేగాని మనకేమీ లాభం కనిపించటలేదు.

నీ దగ్గరనుంచి ఈమెయిల్ వచ్చి చాలా రోజులయింది. చెప్పు కృష్ణా, ఏం చెయ్యమంటావు? నా పాస్‌పోర్ట్ వచ్చింది. హైదరాబాదు వచ్చేసి అక్కడే ఎద్దైనా ఉద్యోగం వెతుక్కోవచ్చునేమో? భారత దేశం వీసా రావాలంటే ఇప్పుడు చాలా కష్టమంటున్నారు. అక్కడ ఉద్యోగముంటేనో, లేక అక్కడివాళ్ళెవరన్నా స్పాన్సర్ చేస్తేనో గాని ఇవ్వరట. నాకు త్వరగా స్పాన్సర్ పత్రాలు పంపగలవా? - జానకి

-----------------------------------

డియర్ జానకీ,

నువ్వక్కడ తొందరపడద్దు! ఇక్కడ నా సంపాదన మీద ఇద్దరం ఉండటం చాలా కష్టం. అసలు నా ఆదాయం చూసి వాళ్ళు నీకు వీసా కూడ ఇవ్వకబోవచ్చు. ఇక్కడ కూడా మన అమెరికావాళ్ళకి ఉద్యోగాలు దొరకడం కొంచం కష్టం అవుతున్నది. ఇక్కడి యూనియన్ వాళ్ళు గొడవచేస్తున్నారు, ఉద్యోగాలన్నీ చవకగా పనిచేసే అమెరికన్లకి వెళ్ళిపోతున్నాయని. మొన్న పార్లమెంటులో ఒక పెద్ద గొడవయ్యి పచ్చపత్రాల సంఖ్య చాలా తగ్గించాలని నిర్ణయించారు! ఇంక ఇక్కడ భారత దేశపు సిటిజన్‌ని పెళ్ళిచేసుకుంటే గాని పచ్చపత్రం వచ్చేటట్లు లేదు! (జోక్ చేస్తున్నానోయ్!) - కృష్ణ

-----------------------------------

డియర్ కృష్ణా,

నెలరోజులు దాటింది నీదగ్గరనుంచి ఈమెయిల్ వచ్చి .. ఏం చేస్తున్నావు?

ఇక్కడ వేరే కంపెనీలో ఉద్యోగం దొరికింది. మంచి ఉద్యోగమే గాని భారతదేశం వెళ్ళే అవకాశం మాత్రం లేదు. అయినా ఇదే హాయిగా వుంది.. అంత ప్రెషర్ లేకుండా వుంది.

మన కాలేజీలో జనార్ధన్ అని ఉండేవాడు గుర్తున్నాడా? మొన్న ఓ రోజు కనిపించాడు. ఇద్దరం సినిమాకి వెళ్ళాం. అక్కడ మీ శైలజ ఏమంటోంది? ఆమె పరీక్షలయ్యాయా? - జానకి

-----------------------------------

డియర్ కృష్ణా,

మొన్న మళ్ళీ Jonathanతో సినిమాకెళ్ళాను. తెలుగు సినిమానే .. నీ లాంటి కేసే .. ఎవడో అమెరికన్ కుర్రాడు హైదరాబాదు వచ్చి అక్కడొకమ్మాయిని ప్రేమించి అమెరికాలో వదలిపెట్టిన ప్రియురాలిని మరచి పోతాడు. కానీ కథ సుఖాంతం కాదు.. సినిమానుంచి బయటకి వచ్చాక నాకు చాలా బాధగా వుండింది! ఎలాగో మనమిద్దరం ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయేట్టుగా ఉన్నాము.. మరేమీ పరవాలేదు, ఇద్దరమూ స్నేహితులుగానే మిగిలిపోదాము .. కానీ అప్పుడప్పుడు ఈమెయిల్

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

వ్రాస్తూ ఉండు, కృష్ణా .. -- జానకి

----------------------------------

డియర్ Jane,

నేను కృష్ణ బాస్ Harryని. వాడి అప్లికేషన్ ఫారంలో మీ ఈమైల్ అడ్రస్సు ఉంటే తీసుకుని ఈమైల్ వ్రాస్తున్నాను. అయినదాంట్లో చాలామటుకూ నా తప్పే వుంది కాబట్టి నేనే వ్రాస్తే బాగుంటుందని మొదలుబెట్టాను. దయచేసి పూర్తిగా చదవండి.

కృష్ణ చాలా మంచివాడు. అతనిని చూసినప్పుడే మా శైలజకు సరిపోతాడని అనిపించింది. ఇన్నాళ్ళు ఈ పరాయిదేశంలో ఉంటూ మనదేశపు మంచి కుర్రాడ్ని చూసేసరికి నాకు చాలా సంతోషం కలిగింది. వీలయినంత మటుకూ వాళ్ళిద్దరినీ కలపాలని చూసాను. భారతదేశపు పొరుడ్ని పెళ్ళిచేసుకుంటే నీకే మంచిదని సలహా కూడా నేనే ఇచ్చాను. (ఇక్కడ ఇన్నాళ్ళు ఉన్నందుకు గాబోలు, ఈ arranged marriages బుద్ధి నాకూ పుట్టింది). వాడికిష్టం లేకపోయినా బాసుగా నా మాట కాదనలేక నే పిలిచినప్పుడల్లా ఇంటికీ, పార్టీలకీ వచ్చాడు.

కానీ శైలజ మాత్రం పూర్తిగా తెలుగు పిల్లే. చిన్నప్పడినుంచీ వాళ్ళ అమ్మ, తాతయ్య నూరిపొయ్యడంతో చాలా traditionalగా పెరిగింది. మీరక్కడ అమెరికాలో ఉంటూ ఇక్కడివాళ్ళంతా ఏదో చాలా ప్రగతిచెందినవారని అనుకుంటూ ఉండుంటారు. వైజ్ఞానికంగా ప్రగతి చెందినా, వీళ్ళ వ్యక్తిగత విషయాలలో మాత్రం వాళ్ళ సంస్కృతి, వాళ్ళ ఆచారాలు ఇంకా ఏమీ మార్చుకోలేదు. ఒకవిధంగా చూస్తే మెచ్చుకోదగ్గ విషయమే. కానీ నేననుకున్నది మాత్రం జరగలేదు. శైలజ భారతదేశంలో పుట్టి పెరిగిన వాడిని గాని చేసుకోనని భీష్మించుకుని కూర్చుంది. అంతటితో అగితే నేనేదో సర్దిచెప్పి విషయం ఇంతదూరం రాకుండా చూసేవాడిని. కానీ వాళ్ళమ్మకి ఈ విషయం తెలిసి, వెళ్ళి పాపం Chris ని నానా చివాట్లు పెట్టింది. Chris వట్టి అమాయకుడు, చాలా బాధపడిపోయి ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేసి అమెరికా వెళ్ళిపోతానని అంటున్నాడట. వాడితో బాటు బార్ వెళ్ళిన వాడి కొలీగ్స్ నాతో చెప్పారు.

Chris కు నిజంగా నువ్వంటే చాలా ఇష్టం. మీరు సరేనంటే ఇక్కడ మైక్రోసాఫ్ట్‌లో మీకూ ఉద్యోగం ఇప్పిస్తాను. వీసా కూడా తేలికగానే వస్తుంది (ఇది కూడా భారతీయుల పాతకాలపు అలవాటే .. కొంచం లంచమిస్తే ఏదైనా చేయించవచ్చు). వాడికిప్పుడు మీ అవసరం చాలా వుంది. వెంటనే ఉత్తరం వ్రాయండి. -- Sincerely, Harry

----------------------------------

డియర్ కృష్ణా,

మీ బాసు వ్రాసిన ఉత్తరం చూసి అంతా తెలుసుకున్నాను. ఏదో ఇటువంటి విశేషమే ఉండుంటుందని అనుకుంటునే ఉన్నాను. అందుకనే ఈ Jonathan విషయం కూడా ఊరికే కల్పించి నీకు చెప్పాను - ఏమంటావో చూద్దామని.

తెలుగు పిల్లని కాకపోయినా నాకూ పౌరుషం ఉంది .. మీ బాసు ఉద్యోగమూ, వీసా ఇప్పిస్తానంటే వెంటనే అన్నీ వదిలేసి నీ దగ్గరకి పరుగెత్తుకుని వస్తాననుకొంటున్నాడు. నాకింకా అంత గతి పట్టలేదు. Please, నీ దారిన నువ్వు వెళ్ళిపో, నన్ను విసిగించకుండా వదిలేసెయ్యి! -- జానకి

----------------------------------

డియర్ Jane ,

నేను మొన్న పంపిన ఈమైల్‌కి ఇంకా మీ దగ్గరనుంచి జవాబు రాలేదు. ఆ రోజు నుంచీ కృష్ణ ఆఫీసుకి రాలేదు. ఇంటికి ఫోనుచేస్తే డిస్కన్నెక్టెడ్ అని వచ్చింది. మీరేమైనా వాడికి వ్రాసారా? నాకు కొంచం భయంగా ఉంది .. వెంటనే తిరిగి ఈమైల్ పంపించండి!

Sincerely, Harry

----------------------------------

హరిగారు,

నన్ను మీ ఈమైల్‌లతో విసిగించడం ఆపేయండి. కృష్ణ ఏమీ పసిపిల్లాడు కాడు. అతని సంగతి నాకిక అఖరలేదు ..

హరిగారు,

నేను కృష్ణని, మా జానకి మొదలుబెట్టిన ఈమైల్ పూర్తి చేస్తున్నాను. ఇప్పుడే ప్లేను దిగి సరాసరి జానకి ఇంటికే వచ్చి తలుపుకొడితే చాలా ఆశ్చర్య పోయింది! గట్టిగా కౌగలించుకుని చెప్పాను - జానకీ, నువ్వు తప్ప నాకెవ్వరూ అఖరలేదు, వెధవ ఉద్యోగం ఎందుకు, హాయిగా ఇక్కడే మనమిద్దరమూ కలసి ఉందామని.ఇప్పుడంతా సరియైపోయింది.

చిన్నప్పడినుంచీ తెలుగులో మాట్లాడుతూ, తెలుగు సాహిత్యం చదువుతూ, తెలుగు సినిమాలు చూస్తూ వచ్చిన నాకు చాలమటుకూ తెలుగు విలువలే వంటపట్టినట్టున్నాయి! మీకాలంలో అమెరికాలో ఎలా వుండేవారో గాని, నాకుమాత్రం నేను ప్రేమించిన జానకి నాతో లేకబోతే తోచటల్లేదు. ఎంతగొప్ప దేశమైనా, ఎంతపెద్ద ఉద్యోగమైనా, జానకి లేకబోతే నాకక్కరలేదు. నిజంగా మీకు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. మీ కుట్రలతో నాకు జ్ఞానోదయం కలిగించారు. ఇక మీకూ, మీ ఉద్యోగానికి ఓ దండం.. మళ్ళీ మా ఇద్దరికీ వ్రాయకండి! -- కృష్ణ

----------------------------------

**వంగూరి ఫౌండేషన్ వ్యయనామ సంవత్సర ఉగాది పోటీలో రెండవ బహుమతి పొందిన కథ.**

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

OPEN - Monday to Saturday
Weekends & Evenings Available

By Appointment Only
Most Insurances Accepted

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals

# తప్పెవరిది ?

- బి.వి.యస్.యస్. లక్ష్మి

కుర్చీలో కూర్చొని కాలక్షేపంగా కిటికీలోంచి వచ్చే పోయే జనాన్ని చూస్తోంది యమున. కాలం ఎలా పరుగులు తీస్తోంది! నిన్నటి వరకు పసి పాపలని అనుకుంటున్నవాళ్ళు ఎంతలో ఎదిగి కళ్ళముందు అభివృద్ధిలోకి వస్తున్నారు! వాళ్ళు ప్రయోజకులై "నమస్తే టీచర్" అంటే ఎంత ఆనందం! ఆ ఆనందం ఇంత అని ఎలా చెప్పగలగడం. దీనికి మరో పార్శ్వం లా ఇదే తరంలో జీవితం పట్ల అవగాహనా లోపం, విలువల పట్ల స్థిరమైన అభిప్రాయాలు లేకపోవడం. ఈ రోజే పేపర్లో చూసింది తండ్రి పరీక్షలకి చదవమని మందలించాడని ఓ పదోతరగతి పిల్లాడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని, డాక్టరు కావలిసిన పిల్ల కొంచెం మార్కులు తక్కువ వచ్చాయని ఉరిపోసుకుందని, డబ్బుకోసం పెంచుతున్న తల్లితండ్రుల్ని ఓ పదహారు సంవత్సారల అమ్మాయి దారుణంగా చంపి ఇంట్లోనే పాతిపెట్టిందని! ఏమిటిది? ఈ ప్రపంచం ఎందుకిలా మారిపోతోందో తెలియదు. ఆలోచనల్లో మునిగి పరిసరాలు మరిచి పోయింది యమున. "యమునా" అన్న పిలుపుతో ఈ లోకంలోకి వచ్చింది. ఎదురుగా చిరునవ్వుతో ప్రశాంతంగా శారద. "రా శారదా! కూర్చో" కుర్చీ చూపిస్తూ అంది. "కూర్చోవడం ఏమిటీ మన మీటింగుకి టైమయింది" అంది. "అవును కదూ! పద" అంటూ లేచింది యమున. తలుపుకు తాళం వేసి ఇద్దరూ డాబావైపు నడిచారు. ఆ అపార్ట్‌మెంటులో పది సంవత్సారలుగా ఉంటున్నారు వాళ్ళు. పదిహేను కుటుంబాలున్న ఆ అపార్ట్‌మెంటులో పరిచితులేకాని స్నేహితులు లేకపోవడం ఇబ్బంది పెట్టింది వాళ్ళని. ఒకరోజు యధాలాపంగ మాట్లాడుకుంటూ "ఇద్దరం టీచర్లుగ చేసి రిటైరయ్యాం. మన స్థాయిలో చేయగలిగినవి ఏవైనా మంచిపనులు మనం చేద్దామండీ. పిల్లలు ఉద్యోగాలరీత్యా దగ్గర లేరుకదా. మనవల్ల ప్రయోజనం ఉండేవాళ్ళకు మనం ఉపయోగపడకూడదా. ఏం చేయగలమో ఆలోచించండి" అంది. "సరిగ్గా నా మనసులో మాట మీనోట వచ్చింది శారదా! మన పిల్లలు పెద్దవాళ్ళయ్యారు. మన సలహాయే కానీ సహాయం వాళ్ళకి అవసరం లేదు. ఖాళీగా కూర్చొని లేనిపోని సమస్యలు సృష్టించుకునే బదులు ఏమైనా మంచిపనులు చేయడానికి ప్రయత్నం చేద్దాం" విప్పారిన ముఖంతో అంది యమున.

"కానీ మనం ఇద్దరమే చెయ్యగలమా అని" అర్థోక్తిగా అగింది శారద. "మనం ఇద్దరం కాదు శారదా. మనలా సమయం, ఓపిక రెండూ ఉండి మనతో ఏకీభవించేవాళ్ళని ఇంకొంత మందిని కలుపుకుందాం! ఆలోచన, సమయం, ఖర్చులు అన్నీ పంచుకోవచ్చు" అంది యమున. అలా ప్రారంభించబడిన వాళ్ళ సమితి "సహృదయ" మంచిపనులకి శ్రీకారం చుట్టింది. అదే అపార్ట్‌మెంటులో ఉన్న డాక్టర్ ఫణీంద్ర, లాయర్ శ్రీదేవి, బాంక్ ఆఫీసర్ క్రాంతికుమార్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఈశ్వర్ అందరూ వీళ్ళ ఆలోచనలపట్ల ఆకర్షితులై ఇందులో మెంబర్లయ్యారు. నెలకోసారి డాబామీద సమావేశమై చేయగలిగే పనులమీద మాట్లాడుకొని, నిర్ణయాలు తీసుకుని అవి ఆచరించటం వాళ్ళకి అలవాటయ్యింది. ఏవో విషయాలు మాట్లాడుకుంటూ పైకి వెళ్ళేసరికి అందరూ హాయిగా చాపలు పరుచుకుని కూర్చున్నారు. "మన మీటింగుహాలే బాగుందండీ యమునగారూ. చాలాచోట్ల హాలుంటే మనుషులుండరు, మనుషులుంటే హాలుండదు. మనకి ఈ నిష్పత్తి సరిగ్గా కుదిరినట్టుంది" ఇలా హడావిడిగా మాట్లాడే క్రాంతి అంటే అభిమానం యమునకి. ఆ అబ్బాయి తన కొడుకు తోటివాడే! మనసులో ఏమీ కల్మషం లేనట్లు స్వచ్ఛంగా ఉంటాడు మనిషి. "అందుకేగా మనం ఈ పద్ధతి పెట్టుకున్నది" అంటూ కూర్చుంది యమున. "ఏమయ్యా క్రాంతీ! ఇవాళ మీటింగులో టీ ఎవరు సప్లై చేస్తున్నారు. స్పాన్సర్స్ ఎవరూ?" నవ్వుతూ అంది శారద. "నేనండీ టీచర్ గారూ మీ అందరిలా గొప్పగొప్ప ఆలోచనలూ గొప్పగొప్ప పనులు చేతకాకపోయినా మీకు టీ ఇవ్వగలను కదండీ" ఈశ్వర్ అన్నాడు వినయంగా. సరే అయితే! ఇవాల్టి విషయానికి వద్దాం. ఇది ఈనాటి సమస్య. పెద్దలు బాధ్యతగా ఆలోచించాల్సిన విషయం. యువతరంలో తగ్గుతున్న ఆత్మస్థైర్యం, ఎక్కువవుతున్న అతిశయం - ఈ విషయంలో మనం ఏమైనా చేయగలమా? మీ అందరి అభిప్రాయాలు చెప్పండి" యమున అడిగింది. చేతుల్లో పేపర్స్, పెన్నుతో శారద సిద్ధంగా ఉంది విషయాలు, వివరాలు రాసుకునేందుకు. "చెప్పండి ముందుగా డాక్టరుగారు" ఫణీంద్రవైపు చూస్తూ అంది యమున. "ఒక డాక్టరుగా నా అభిప్రాయం ఆరోగ్యవంతమైన కుటుంబ వ్యవస్థ లోపించడం. తల్లితండ్రులు వృత్తిపరంగా పైకి ఎదగడానికి, సంఘంలో ఉన్నతవర్గంగా గుర్తింపబడటానికి చేసే ప్రయత్నంలో వెయ్యోవంతు కూడా పిల్లల మానసిక పరమైన ఎదుగుదలకు కానీ, వ్యక్తిత్వ వికాసానికి కానీ సమయం వెచ్చించటంలేదు. సమాజపరంగా ఇది చాలా నష్టాలను తెచ్చిపెడుతోంది" ఫణీంద్ర అన్నాడు. "ఇదొక్కటేనా కారణం, అసలు పిల్లల గురించి పట్టించుకుంటున్న వాళ్ళెవరండీ బాబూ. అయినా మీరు ఫణీంద్రగారిని అడిగారు నేను మాట్లాడకూడదేమో" సందేహంగా అంది శ్రీదేవి. "అలాంటిదేమీలేదు. మనందరం కలసి చర్చించుకుని కొన్ని పాటించడానికి వీలయ్యే నిర్ణయాలు తీసుకోవడం మన ఉద్దేశ్యం. శ్రీదేవీ చెప్పండి" అంది శారద. "అయితే సరే! పిల్లలకి జీవితాలని పరుగు

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

పందేలుగా చేసేశారండీ. మూడోఏటనుంచి పరుగోపరుగు. పక్కింటి వాడికన్నా నీకు మార్కులు ఎందుకు ఎక్కువ రాలేదనో, ఇంకెవరిలాగానో జనరల్ నాలెడ్జ్ లేదనో, పిల్లల్ని ఇరవై నాలుగు గంటలూ ఇంకొకరితో పోలుస్తూ సతాయించే పెద్దలు. అసలు వాళ్ళ మనసేంటి దాని మన్ననలేమిటో ఎప్పుడైనా తెలుసుకొనే ప్రయత్నం చేసారంటారా? పైగా ఈ కంపారిజన్స్ వల్ల వాళ్ళలో వాళ్ళకి స్నేహభావం బదులు, ఈర్ష్య, ద్వేషం ఎక్కువవుతున్నాయి. ఇంకొకరి ఆధిక్యతని మెచ్చుకునే సంస్కారం లేకుండా పోతొంది" బాధగా అంది శ్రీదేవి.

"అసలంత తీరిక ఎవరికుందండీ. బాక్సుల్లో అన్నాలు పెట్టి తోసేసే తల్లులే గానీ గోముగా లాలిస్తూ అన్నం పెట్టే అమ్మలు కరువైన రోజులివి" నిష్టూర్యంగా అన్నాడు క్రాంతి. శారద, యమున నవ్వుతూ చూసారు అతనివంక. "నిజమండీ మా అమ్మ నన్ను ఎంత ప్రేమగానో పెంచిందండీ. ఆరేళ్ళవరకూ డాబామీద కూర్చోపెట్టి కథలు చెప్తుతూ, మంచిమాటలు చెపుతూ........" ఈ మధ్యే కరుమరుగైన తల్లి గుర్తుకొచ్చి మాటరాక అర్ధోక్తిలో ఆగిపోయాడతను. "సారీ క్రాంతిగారూ. అంటే మీ ఉద్దేశ్యం అందరు తల్లులకీ ప్రేమ ఉండదనా?" సూటిగా అడిగింది శ్రీదేవి. "ఛ ఛ నా ఉద్దేశ్యం అదికాదు. తల్లి ప్రేమను పిల్లలు అనుభవించేలా ఉంటోందా జీవితం! అన్నీ బాధ్యతలే. తండ్రికి సంపాదించటం బాధ్యత. తల్లికి దానితోపాటు వండి పెట్టడం కూడా బాధ్యత. సంపాదించిన డబ్బు పిల్లల చదువులకి ఖర్చు చెయ్యడం ఒక బాధ్యత. పెట్టిన పెట్టుబడికి నష్టం లేకుండా వాళ్ళు రాంకుల లాభాలు పొందేలా వాళ్ళని ప్రోత్సహించడం ఒక బాధ్యత. ఈ లాభనష్టాల చిట్టాలలో మిస్సవుతున్న జీవితాన్ని గురించి ఆలోచించే వాళ్ళు నూటికి పదిమందైనా ఉంటారా అని నా సందేహం..." క్రాంతి అన్నాడు.

"ఈరోజు మన టాపిక్‌కీ దీనికీ......" సందేహంగా అన్నాడు ఈశ్వర్. "సంబంధం తప్పకుండా ఉంది. జీవితంలో ప్రేమాభిమానాలకు, నైతిక విలువలకూ బీజం చిన్నతనంలో కుటుంబవ్యవస్థలోనే ఏర్పడుతుంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తనతోపాటు ఎదుటి వ్యక్తి గురించి కూడా ఆలోచించడం నేర్పుతుంది. సద్దుబాటుతనం సహజంగా వస్తుంది. ఒకరు కోప్పడితే ఇంకొకరి ఓదార్పు ఆ వెల్తిని లేకుండా చేస్తుంది. ఇటువంటి బాల్యం ఇప్పటి పిల్లలకు లేదు. అదే నా బాధ." నిట్టూరుస్తూ అన్నాడు. "నిజం క్రాంతీ బంగారు బాల్యం గడిపిన వ్యక్తి తన వ్యక్తిత్వంతో మరో పదిమందిని ప్రభావితుల్ని చేయగలడు. గాలివాటుతనపు స్వేచ్ఛ వ్యక్తిత్వ నిర్మాణానికి ఒక అవరోధమే అని నేను అనుకుంటున్నాను. ఈ రోజు కుటుంబంలోని ముఖ్యవ్యక్తులే అతిధులవుతున్నారు. దగ్గర బంధువులకు కూడా ఒకరిగురించి ఒకరికి తెలియదు. కాలంతో ఈ పరుగు పందెంలో గెలుపు నూటికి ఇద్దరిదైతే అలసట, ఆశాభంగం మిగిలిన అందరిదీను. పిల్లల మేధాస్థాయిని బట్టి ఈ పందాలు పెడితే బాగుంటుంది. పేపరు తెరిస్తే మనస్సును బాధపెట్టే విషయాలే ఎక్కువ. ఇవాళ్టి పేపరు చూసారా?" యమున వైపు చూస్తూ అంది శారద.

"అవును. చూశాను శారదా! మెడిసన్‌లో ర్యాంకు తెచ్చుకుందంటే ఎంత తెలివైన పిల్లో అర్ధం చేసుకోవచ్చు. కేవలం ఒక సబ్జక్టులో మార్కులు తక్కువ వచ్చాయని ప్రాణాలు తీసుకుందంటే ఆ బేలతనం ఎందుకు వచ్చిందంటారు. అస్థిరమైన ఆలోచనలు, తన భావాలు పంచుకొనేవాళ్ళు లేకపోవడం వల్ల. ఎంత బాధ శారదా! పిల్లలకి వాళ్ళ భావాలని పంచుకునేందుకు తల్లితండ్రులు కూడా ఆసరాగా అందుబాటులో లేకపోవడం. పిల్లల్లో ఉండే అభద్రతా భావం ఇలాంటి పనులు చేయిస్తుంది. జీవితంలో భాగాలుగా అనుభవించవలసిన వాటికి అవిలేకపోతే జీవితమే లేదన్నంత గాఢత కనిపిస్తున్నది ముఖ్యంగా తల్లితండ్రులే! చదువు జీవితంలో ఎదురయ్యే పరిస్థితులని ఎదుర్కొనే ధైర్యం, పరిణితి కలిగించాలి. మన వ్యవస్థ, విద్యావిధానం అవి కలిగిస్తున్నాయంటారా? లేదు" నిట్టూరుస్తూ అంది యమున. "ఇదుగో మేడం టీ" అందరికీ టీ సప్లై చేసాడు ఈశ్వర్. "అయితే ఇవాళ్టి నిర్ణయాలు ఏమిటి మేడం?" యమునకి టీ అందిస్తూ అడిగాడు. "నేను అనుకుంటున్నది చెపుతాను. మీ అభిప్రాయాలు చెప్పండి. నేను పదేళ్ళలోపు పిల్లలకి ఉచితంగా శతక సాహిత్యం చెపుతాను. దానివల్ల నైతిక సూత్రాలకు, మానసిక బలానికి పునాదులు పడతాయన్నది నా నమ్మకం. తరువాత ఇద్దరు ముగ్గురు ఒక బ్యాచ్ గా ఒక్కొక్క స్కూలుకు వెళ్ళి అన్నింటికన్నా జీవితం ముఖ్యమనే భావం వాళ్ళకి అర్ధం అయ్యేలా కౌన్సిలింగ్ జరుపుదాం. అలాగే పేరెంట్స్‌కి కూడా. పిల్లలపట్ల ప్రేమ ఉందన్న విషయం వాళ్ళకి అర్ధం అయ్యేలా ఉండాలి. ఉద్యోగాలు చేస్తున్నా ఉన్న సమయంలోనే పిల్లలతో దగ్గరగా ఎలా మసలుకోవచ్చో చెపుదాం. ఇది చాలా సహజమైన విషయం. కానీ ఇలా మూడో వ్యక్తి చెప్పవలసి రావడమే చాలా బాధాకరం. అయినా తప్పదు. చదువుకున్న వ్యక్తులుగా సమాజంపట్ల మనమీబాధ్యత తీసుకుందాం. మీరేమంటారు...." అడిగింది యమున." ఆలోచన బాగుంది. ఆచరణయోగ్యంగానేఉంది. అలాగే చేద్దాం". అందరూ అంగీకారం తెలిపారు. అదే విషయం మీద మాట్లాడుకుంటూ అందరూ సమావేశం ముగించారు.

"జీవితపు విలువలని మనం పిల్లలకి తెలియపరచాలి కదండీ .. లేకపోతే ఆ తప్పు మనదే కదా! నిజం మేడం మీరు చాలా విలువైన విషయాలు చెప్పారు. నమస్తే" మెరిసే కళ్ళతో చిన్న పిల్లవాడిలా అంటున్న ఈశ్వర్ ని చూస్తూ చిన్నగా నవ్వేసింది యమున.

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com

# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**

**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

**This page is sponsored by**

**COSMIC Stone & Tile Outlet**

Warehouse Outlet – Factory Direct to You
Open Saturday 10 AM – 2 PM
475 Jersey Ave
New Brunswick, NJ 08901
Phone: 732-828-0100
Fax: 732-828-6162
E-mail: sales@stoneandtileoutlet.com
www.stoneandtileoutlet.com

Your one-stop shop for all of your floor & wall needs at warehouse outlet prices.
Granite – Marble – Porcelain – Slate – Ceramic – Onyx – Travertine – Tumbled Stones – Jerusalem Gold
Large inventory of slabs and tiles - 50,000 sq. ft. warehouse - 2000 sq. ft. showroom – hundreds of colors and styles


## ఆడా? - మగా?

-- యేలూరిపాటి ఆంజనేయశర్మ

వెనకిటికో జ్యోతిష్కుడు, రాజుగారి ఆస్థానంలో రాజుతో మీకు తప్పనిసరిగా యువరాజావారు జన్మించబోతున్నారన్నాడట. దానికా రాజు ఉబ్బితబ్బిబ్బైపోయి ఘనసన్మానం చేసేశాడు. బయటకొచ్చాక జ్యోతిష్కుని శిష్యుడు గురువుగారితో "గురువుగారూ రాణీగారికి అమ్మాయి పుడితే, రాజుగారు మీ తల తీయించేస్తారేమో" అన్నాట్ట భయంగా. దానికా లౌక్యుడు "నేను రాణిగారికి ముందే చెప్పా రహస్యంగా మీకమ్మాయేనని" అన్నాట్ట.

పుట్టబోయేది అమ్మాయో, అబ్బాయో తెలిసికొనే ప్రయత్నం జ్యోతిష్కులది. ఎవర్ని కనాలో నిర్ణయించుకొనేది మాత్రం మనమే. ఆధునిక వైద్యశాస్త్రం ప్రకారం స్త్రీయొక్క XX కణాలతో పురుషుని XY కణాలు జత కలిస్తే మగ పిల్లవాడని, పురుషుని XX కణాలు జతకలిస్తే ఆడపిల్ల అని తెలుస్తోంది. మొత్తం మీద ఆడ-మగ నిర్ణయమయ్యేది పురుషుని వల్లేనని, స్త్రీ కారణం కాదని ఇటీవలివరకు మన నమ్మకం.

ఈమధ్య శాస్త్రజ్ఞులు చేసిన ఓ పరిశోధనప్రకారం, పుట్టబోయే బిడ్డ ఆడ కావాలో మగ కావాలో నిర్ణయించేది స్త్రీయేనని తేలింది. సమాజంలో దూసుకుపోయే తత్వంతో చెలాకీగా ఉండే చురుకైన ఆడవాళ్ళు ఎక్కువమంది మగ పిల్లలకు జన్మనిచ్చారని, భయంగా ఇంట్లోనే ఒదిగి ఉండే స్త్రీలు ఆడపిల్లల్నెక్కువ కన్నారని ఆ పరిశోధన సారాంశం. వారి నిర్ణయమే గర్భధారణకు కారణమౌతోందని ఫలితాంశం.

ఇక్కడ మనం సుశ్రుతుణ్ణి గుర్తు చేసుకోవాలి. సుశ్రుతుడు గొప్ప ఆయుర్వేద వైద్యుడు. ఆయన తలవెంట్రుకను నిలువుకోత కోసి గొట్టంలా వున్న దాన్ని చీల్చి తెరిచేపాటి పనిముట్లు వాడి శస్త్రచికిత్సలు చేసేవాడని ప్రతీతి. ఆయన వ్రాసిన "సుశ్రుతసంహిత" అనే ఆయుర్వేద గ్రంధం ప్రథమభాగంలో వ్రాసిన ప్రకారం - స్త్రీకి నెలసరితో మొదటి మూడురోజులు భర్తను కలియటం నిషిద్ధం. 4, 6, 8, 10, 12. . . ఇలా సరి రోజుల్లో ఆనందిస్తే పురుష సంతానము, 5, 7, 9, 11. . . ఇలా బేసి రోజుల్లో ఆనందిస్తే స్త్రీ సంతానము కలుగుతారని ఉంది.

దీన్ని పాటించి అనుకున్నట్లు పిల్లల్ని కన్నవారి ఉదాహరణలు 2, 3 నేనెరుగుదును. అవి యాదృచ్ఛికమూ కావచ్చు. 4వ రోజు నుండి స్త్రీకి ఋతుకాలమని, ఆరోజుల్లో ముఖ్యంగా 4వ రోజు తప్పనిసరి సంసారమని పెద్దలమాట. మహాకవి కాళిదాసు, రఘువంశంలో "ధర్మతోపభయాద్రాజ్ఞీమృతుస్నాతా మనుస్మరన్" అంటూ వ్రాశాడు. ఇంద్రునికి దేవాసుర సంగ్రామంలో సహాయపడి భూలోకానికి తిరిగివస్తున్న దిలీపుడు ఋతుస్నాత అయిన భార్యను స్మరిస్తూ తొందరగా ఇంటికి చేరకపోతే ధర్మలోపం కలుగుతుందన్న భయంతో కల్పవృక్షం నీడన ఉన్న కామధేనువుకు ప్రదక్షిణ నమస్కారాలు చేయకుండా వచ్చేశాడు. యోగ్యమైన పని చేయకుండా వెళ్ళిన దిలీపుని కామధేనువు, తన సంతానాన్ని సేవించనిదే నీకు సంతానం కలగదని శపించింది. సరే, గోసేవానంతరం సంతానం----వేరే కథ.

ఇంతకూ ఋతుస్నాతను కలిసి తీరాలనటం కాళిదాసు ఆదేశం. ఆయన కాలామృతం వంటి గొప్ప జ్యోతిషగ్రంధాన్ని రచించిన జ్యోతిర్వేత్తకూడా! స్త్రీ నిర్ణయం ప్రకారం బీజకణాలను స్వీకరించటం జరుగుతోందని ముందుగా అనుకున్నాం. స్త్రీ ఇచ్చ ప్రకారం ఆమె అండం, పురుషకణాలను స్వీకరించటమో తిరస్కరించటమో జరుగుతొందన్నమాట. సరిరోజుల్లో పురుషకారక XY కణాలను, బేసిరోజుల్లో XX అనే స్త్రీకారక కణాలను స్వీకరించే సంసిద్ధత స్త్రీ అండానికి, దానికి మూలకారణమైన స్త్రీ ఆలోచనలకు ఉంటుందేమో మరో సర్వే జరుగుతే బాగుణ్ణు, తెలిసేది. ఆలోచనలు ఆదేశిస్తేకదా అవయవాలు ఆచరించేది.

గర్భాదానముహూర్త నిర్ణయమప్పుడు ఋతు ప్రస్తావన రావడం కూడా కద్దు.

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

## Those Eyes

Silvered brow
Blackened skin
Sunken sockets
Shrunk organs.
Those eyes......
Deep and black
No cataract,
Intelligent and observant.
Respectable and powerful
Those looks.
Age fostered illness
Now opaque and white
And with diminished sight,
Ocular tension,
Microbes on venture
And drops for prevention.
Those muscles
So faithful and strong
Never tired of reading so long.
Reading still
Specially the medicines that thrive on him,
Calls himself a victim of experimentation
For doctors and their prescriptions.
I see those eyes
Constantly blinking
Out of irritation persisting,
And the sparse lashes dancing.
Those eyes.....
Tears I saw
When he felt lonely and uncared for.
Tears I saw
When his mother expired.
Those eyes, impaired physical provision
No bar to the mental vision,
Ever thinking and in action
These very eyes
A twinkle I see
When he smiles happily
At the success of his progeny
Or see his great grandchild play merrily.
Those eyes
Have seen people
Have seen places
Have spotted knowledge
In every nook and corner
Those eyes
Though traumatic
Have seen ninety years of life!
My grandpa - the apple of our eye!

- Madhavi Bhavaraju

# This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

**What is ICPC?**

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

**SERVICES**

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054


## పురాణాల్లో పిట్టకథలు: రాముడు మానవుడేనా?

- కాశీనాధుని రాధ

రామావతారం లో సంభవామి యుగేయుగే అన్న విష్ణుమూర్తి అచ్చంగా మానవుని లాగానే ప్రవర్తించేడు. మాయలు మహిమలు లేవు. మనందరికి మల్లేనే కష్టాలు నష్టాలు పడుతూ బ్రతుకు ఈడ్చు కొచ్చాడు. రాముడు మానవుడి లాగే వున్నాడు అనడానికి చాలా కధలూ (కల్పించినవి), ఉదాహరణలూ ఉన్నాయి. అందులో ఇప్పుడు చెప్పేదొకటి.

రాముడు సముద్రాన్ని దాటి లంకపై దండెత్తి రావణాసురుణ్ణి సంహరించి సీతని తిరిగి పొందాడు. యుద్ధం అయి పోయాక అందరూ లంకాపట్టణాన్ని చూడాలని కోరిక వ్యక్తపరిచారు. అదేం సామాన్యమైన పట్టణమా ఏవిటి. ముల్లోకాలనుంచి రావణా సురుడు గెలిచి తెచ్చుకున్న సంపదలన్నీ అక్కడే తిష్టవేసుకూర్చున్నాయయ్యే. సైన్యం అంతా లంక చూట్టానికి బయలుదేరారు. రావణుడి తమ్ముడైన విభీషణుడు అప్పటికి కమాండులో ఉన్నవాడు, రాముడిని లంకా నగరం టూర్‌కి తీసుకెళ్ళాడు.

మొట్టమొదట సముద్రపుటొడ్డున రావణాసురుడు స్నానం చేసి సంధ్య వార్చుకునే స్థలానికి వెళ్ళేరు. అక్కడ రావణుడుకూర్చుని స్నానం చేసే రాతిమీద కళ్ళుచెదిరేటట్టుగా మణులు, మాణిక్యాలు, వజ్రాలూ, వైఢూర్యాలు పొదిగివున్నాయి. దాన్ని చూసిన రాముడు ఇలాంటిది ఒకటి అయోధ్యలో సరయూనది ఒడ్డునుంటే ఎంత బావుంటుంది అనుకున్నాడుట మనసులో.

"ప్రభూ! ఇక కోటలోకి వెళదామా?" అన్న విభీషణుని మాటకి పరధ్యానంగా ఉన్న రాముడు ఉలిక్కిపడి. అష్టరాల్ రాతిబండే ఇంత భ్రమ కలిగించేటట్టుంది ఇక లోపలికి వెళితే మతే చలిస్తుందేమో అని మనసులో అనుకుని. "చాలు విభీషణా ఇంక నేను చూడాల్సిన దేమీ లేదు. సైన్యం అంతా వెనక్కి రాగానే ప్రయాణానికి సన్నాహాలు ఏర్పాటు చేయించు" అన్నాడుట. ఎంతటి దేముడైనా మానవ శరీరంలో చిక్కుబడ్డాడు గదా మరి!

ఇంతకీ ఐహికమైన ధనకనకాదుల మోహం రాముడంతటి వాడినే ఒక క్షణం పాటు మభ్య పెట్టిందంటే మనబోటి వారి సంగతి ఇక చెప్పాల్సిన పనేముంది.

# డేటింగ్ లేక..

## (కృష్ణుడు డేటింగ్ చేసేవాడా)

-- సాయిలక్ష్మి

"వయస్సా! స్వతంత్రమా! పెద్దరికమా! ... పిల్లలు ఎంత పెద్దవాళ్ళైనా తనకి చిన్నవాళ్ళేకదా!" ... అనుకున్నాడు శశిధర్... "అవును! ఎన్నో రోజులనుంచీ తను పడే తపనకు సమయం వచ్చింది. పిల్లలు ఎదుగుతున్నకొద్దీ ఈ దేశంలో తను, అరవింద ఎటువంటి బాధలు పడాలో చర్చిస్తూనే ఉంటారు. డ్రగ్స్ గురించి ఎంతో సులభంగా చెప్పగలిగాము కానీ 'డేటింగ్' గురించి చెప్పగలమా? అని తనకు తనే ప్రశ్నించుకొన్నాడు." . . . చికాకుతో ఆఫీసుకు వెళ్ళిపోయాడు .

అసలు ఈరోజు కొన్ని నిముషాల ముందు ఏం జరిగిందంటే. . . .

శశిధర్ చివరిసారిగా అద్దంలో 'టై" సర్దుకొంటూ ఆ ప్రక్కనే వున్న గడియారంలో టైము చూసాడు. తెల్లవారుఝామున ఆరున్నర అయిందనుకున్నాడు. ఒకసారి కిటికీలోంచి బయటనున్న చీకటిని చూసి తనలో తాను నవ్వుకొన్నాడు. 'తెల్లవారుఝామున' అనుకొన్నందుకు. "ఈ అమెరికా దేశంలో అందులో చికాగోలో ఇవ్వాళ పదిగంటలకు కాబోలు సూర్యోదయం" అని అనుకుంటూ, నెమ్మదిగా అడుగులు వేస్తూ అక్కడే పడుకున్న భార్య అరవింద అందాన్ని చూస్తూ, ఆమెకు దగ్గరగా వచ్చాడు. అరవిందకు మెలుకువ రాకుండా ఆమె నుదిటిమీద ముద్దు పెట్టుకున్నాడు. తరువాత బెడ్‌రూము తలుపు దగ్గరగావేసి బయటికి వచ్చాడు.

అలవాటు ప్రకారం పిల్లలను చూడటానికి వెళ్ళాడు. పెద్దబ్బాయి శశాంక గది తలుపు వేసుంది. "రోజు ఉదయమే నన్ను నిద్ర లేపొద్దు. డాడీ" అని గట్టిగా చెప్పాడు. "వెధవకి పెద్దరికం వచ్చేసింది. ఇంకో అరగంటకి ఎలాగో లేవాలి స్కూలుకు వెళ్ళటానికి." అనుకున్నాడు ముందుకు వెడుతూ. తరువాత గది కూతురు 'శమంత'ది. శమంత గది ఆరు నెలలనుండి పడుకునేటప్పుడు తలుపు వేసుకుంటోంది. "ఆడపిల్ల గదా! ఎంత పెద్దదయిందో!" అని నవ్వుకొన్నాడు. మూడో గది "సీమంత్"ది కొంచెం పక్కగా ఉంటుంది. "వాడింకా చిన్నవాడే తనవాడే" అనుకొని అటువైపు ధీమాగా నడిచాడు. చెళ్ళున కొట్టినట్లు ఆగిపోయాడు. ఆ తలుపు వేసుంది. "వీడు పెద్దాడయ్యాడా! పట్టుమని పన్నేండ్లు లేవు." అనుకుంటూ తలుపుకున్న నాబ్ పట్టుకొని తలుపు తియ్యటానికి ప్రయత్నించాడు. అది రాలేదు. తలుపు మీద టకాటకా కొట్టబోయి ఆగిపోయాడు. "అంటే అందరికి స్వతంత్రము వచ్చేసిందన్నమాట! ఇంతలో ఎంత పెద్దవాళ్ళైనారు!" ఒకసారి నిట్టూర్చి తన చేతి అరచేతులు చూసుకొన్నాడు. గత పదిహేనేళ్ళగ ఆఫీసుకు వెళ్ళేముందు పిల్లల దగ్గరకు వచ్చి వాళ్ళని కాసేపు చూసి తల తడిమి నుదురు మీద ముద్దు పెట్టుకొని కానీ ఆఫీసుకు వెళ్ళేవాడు కాదు. ఈ రోజు ఈచేతులకు గది తలుపులు అడ్డం వచ్చాయి.

సాయంత్రం ఆఫీసు నుంచి తొందరగానే వచ్చాడు శశిధర్. పిల్లలు, అరవింద ఇంట్లోనే ఉన్నారు. శశిధర్ ప్రతివారంలో ఏదో ఒక రోజు సాయంత్రం అందరూ ఇంట్లో గడిపేటట్లు నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు పిల్లలకు ఏ విధమైన కార్యక్రమాలు (ఏక్టివిటీస్) లేకుండా జాగ్రత్త పడతారు. అలాటిదే ఈరోజు. ఎవరికిష్టమైన పనులు వాళ్ళు చేసుకోవచ్చు. ఒకరిని ఒకరు అడ్డు పెట్టరు. ఇంతవరకూ ఎప్పుడూ ఏదో సరదాగానే గడిచిపోతోంది. ఏదో ఒక కొత్తరకపు వంట చేసుకోవడమో, లేకపోతే అందరికిఇష్టమైన వంట చేసుకోవటమో, కబుర్లు చెప్పుకోవటమో, లేక ఆటలు ఆడటం అలాటివి మొదట్నించి అలవాటు చేసాడు. కానీ ఈ రోజు శశిధర్ చాలా గంభీరంగా ఉన్నాడు. దేనిలోను మనస్సు లగ్నం చెయ్యలేదు. శశాంక, అరవింద అడిగారు ఏమైందని. ఏమీ జవాబు చెప్పలేదు వారికి. భుజాలు ఎగరవేస్తూ వెనక్కి వెళ్ళి పోయారు. అక్కడున్న వాతావరణం గంభీరంగా మారుతున్నప్పుదు శశిధర్ "మనం ఇవ్వాళ 'చైనీస్ మంచూరియా' చేద్దాం. అందరూ రండి" అని తలో పని చెప్పాడు. జోకులు వేసుకుంటూ అది పూర్తి చేసి అందరూ హాయిగా తిన్నారు.

అలవాటు ప్రకారం భోజనం తరువాత పదిహేను, ఇరవై నిముషాలు అందరూ కబుర్లు చెప్పుకుంటారు. అది కూడా అతను ముందునుంచి పిల్లలకు అలవాటు చేసాడు. అందరికి ప్రతిరోజు ఒక నిర్ణయం ప్రకారం అంటే స్కూలు, హోంవర్క్, మిగతా స్నానపానాదులు ఎలా టైము ప్రకారం గడుస్తాయో ఇది కూడా అందులో ఒక భాగంగా తయారైంది. అప్పుడే పిల్లల స్కూలు కబుర్లు, ఆఫీసు కబుర్లు, పిల్లల తగాదాల పరిష్కారాలు, అవసరాలు అన్నీ అప్పుడే అవుతాయి. ఒకోసారి ఎక్కువసేపు ఉంటారు. అందులో అరవింద, శశాంక ఎప్పుడూ ఏదో జోకులు వేస్తూంటారు. ఒకొక్కసారి శశిధర్ వాళ్ళని 'పెడర్థాలు' తీస్తారని విసుక్కుంటాడు.

ఈ రోజు కూడా అలాగే కూర్చున్నారు. అరవిందకు ముందే చెప్పాడు, 'జోకులు, గ్రటా వెయ్యొద్ద' ని. భర్త గంభీరతని అర్థం చేసుకొని మౌనంగానే ఉన్నది. "హాయ్! గైస్! ఐ వాంట్ టు షేర్ సంథింగ్ విత్ యు!" అని పిల్లల్ని ఉద్దేశించి ఇంగ్లీషులో మొదలెట్టాడు శశిధర్. తండ్రి ఇంగ్లీష్‌లో మొదలెట్టాడు అంటే అదేదో సీరియస్ విషయం అని పిల్లలు మౌనంగానే ఉన్నారు. సీమంత్, ఆఖరివాడు, వెంటనే లేచి తల్లి దగ్గరకు వెళ్ళి కూర్చున్నాడు. అరవింద వాడిని దగ్గరగా తీసుకుంది.

శశాంకకు తండ్రి 'ఏం చెపుతాడా' అని ఆదుర్దాగా ఉంది. "తన గర్ల్ ఫ్రెండు గురించి తెలిసిపోయిందా!" అని. శమంత ఏమీ పట్టనట్టు కూర్చుంది. అయినా ఆమె ఆలోచన "తనని, గ్రెగరీని మాల్ లో చూసారా! సూసన్ కూడా ఉందిగా, అయినా తను ఇప్పుడు పెద్దదైంది. వీళ్ళమాటలు వినాల్సిన అవసరం లేదు." పడుచుతనం వచ్చేముందు ప్రాయంలోని ఆలోచనలేకదా! తప్పేముంది పిల్లలలో.

ఇంతలో "శశాంక్! నీ ఫ్రెండు రోజీ ఏమయింది? నువ్వు తన గురించి ఏమీ చెప్పటంలేదే" అన్నాడు శశిధర్. "డాడీ! నువ్వే గదా రోజి గురించి మాట్లాడితే తంతానన్నావు. తను కాలిఫోర్నియా వెళ్ళిపోయింది." అన్నాడు శశాంక్ తల ఎగరవేస్తూ. శశిధర్ గబుక్కున నాలిక కరుచుకొన్నాడు. తను వేసిన పొరపాటు ప్రశ్నకు. అయినా తమాయించుకొని "రోజూ రోజీ గురించి చెప్పేవాడివి కదా విసుగొచ్చేదాకా. అయినా అప్పుడు నిన్ను అలా ఆపాలిలే. మరి ఇప్పుడు నీ ఫ్రెండు ఎవరురా? నాన్నా!" అని గోముగా అడిగాడు శశాంకని. "జూలీ రాబర్ట్స్" అన్నాడు శశాంక. అందరూ గట్టిగా నవ్వారు. "ఒరేయ్ అన్నయ్యా! అది సినిమా స్టార్. నీకు "పిన్ని అవుతుందేమో!" అన్నాడు సీమంత్. శశిధర్ కూడా నవ్వుతూ "జూలీ రాబర్ట్స్ లు చాలామంది ఉంటారులే!" అని నవ్వుతూ, "ఓ యంగ్ లేడీ! నీ ఫ్రెండు ఎవరమ్మా!" అని కూతురిని ప్రేమగా అడిగాడు. "గ్రెగరీ. నేను సన్‌డే సూసన్ వాళ్ళింటికి వెళ్ళినప్పుడు ఆ ప్రక్కనే వున్న మాల్ కు గ్రెగరీతో వెళ్ళాము." అని ఉక్రోషంగా జవాబిచ్చింది. కోపంగా కూర్చుంది. అక్కడే ఉన్న అరవింద "గ్రెగరీపెక్" అని నెమ్మదిగా ముసిముసి నవ్వులు నవ్వటము మొదలెట్టింది. అది చూసిన శశిధర్ కళ్ళురిమాడు భార్యవైపు చూస్తూ. తరువాత కూతురు శమంతతో "చిట్టితల్లీ! నేను 'గ్రెగరీ' తో ఎక్కడకు వెళ్ళావని అడగలేదు కదా!" అని సముదాయిస్తున్నట్లుగా అన్నాడు.

పిల్లలందరికి తల్లితండ్రుల దగ్గర చనువు, నిర్భయంగా మాట్లాడటము, దాపరికము లేకుండా మాట్లాడటము నేర్పించాడు. కానీ పదిమందిలో పెరిగిన శశిధర్ కు ఎంతలా పెంచినా పిల్లలకు తెలియని భయము, దానితో పాటు దాపరికము ఉంటాయని బాగా తెలుసు. ఎందుకంటే ప్రతివారికి తనకంటూ ఒక ప్రత్యేక జీవితం ఉంటుంది కనుక. అందుకే ఇవ్వాళ ఈ సంభాషణ.

"నాకు మీవయస్సులో నా'గర్ల్ ఫ్రెండు' ఎవరో తెలుసా?" సమాధానానికి అవకాశం ఇవ్వకుండా 'మీ అమ్మ' అని అన్నాడు శశిధర్. సీమంత్ "ఓ! అయితే మీరు డేటింగ్ చేశారా? ఇండియాలో డేటింగ్ లేదంటారే!" అన్నాడు. శశిధర్ హాయిగా నవ్వాడు సంభాషణ "డేటింగ్" మీదకు మళ్ళినందుకు. "నిజమేరా! మీలాగా మాకు డేటింగ్ లేదు. ఏమీ లేదు. అయినా అమ్మ నా ఫ్రెండు. తరువాత ఎనిమిది సంవత్సరాలకు పెళ్ళి చేసుకున్నాము. మా డేటింగ్ ఎలా జరిగిందో తెలుసా? అమ్మ నాకు నాలుగేళ్ళు మాత్రమే తెలుసు. అ తరువాత అసలు మీ అమ్మను చూళ్ళేదు తెలుసా! అసలు ఎక్కడుందో కూడా తెలియదు". "నిజంగా? మరి పెళ్ళయ్యింది?". . . . ."అమ్మా! నాన్నని నువ్వు ఎలా పెళ్ళి చేసుకున్నావు?. . . . ఎలా లవ్ చేశావు?" అని శమంత అడిగింది. "లవ్వా. . . నా బొందా!. . . . శశి నాకు క్లాసుమేటుగానే తెలుసును. అంతే నాన్న నన్ను లవ్ చేసారని కూడా తెలియదు.." అంది అరవింద ఈ సంభాషణ ఎటు దారి తీస్తుందో తెలియక. "లవ్ లేకుండా,. . . . డేటింగ్ లేకుండా. . . . పెళ్ళి చేసుకొన్నావా!" అని ఆశ్చర్యంగా చూసింది కూతురు శమంత. "అందుకే అమ్మా, నాన్న ఎప్పుడూ పోట్లాడుకుంటూ ఉంటారు" అని ఓ బాంబు పేల్చాడు ఆఖరివాడు సీమంత్. "ఒరేయ్! వెధవ! మేము ఏమీ పోట్లాడుకోవడము లేదు. ఏదొ ఆర్గ్యూ చేసుకుంటాము. . . . ఏరా! సీమంత్! మేమన్నా శత్రువుల్లా అంటే ఎనిమీస్ లా ఉన్నామా?. . . పోట్లాడుకొన్నా మళ్ళీ అయిదు నిముషాలలో మాట్లాడుతాముకదరా!. . . నువ్వు, శమంత, శశాంక పోట్లాడుకోరూ!. . .అయినా మీకు కావలిసిన దాని కోసము మీరు అవతలి వాళ్ళతో తగవు పెట్టు కొంటారు. . . అలాగే మాటలు రాని పసిపిల్లలు ఏడిచి రాగాలు పెట్టి వాళ్ళకి కావలిసిన వాటికోసమో లేక పనులు చేయించుకోవటమో చేస్తారు. . .మాటలు వచ్చాక పోట్లాడి తీసుకుంటారు. పెద్దవాళ్ళయ్యాక ఒకళ్ళొకొకళ్ళు చెప్పుకొని, వాదించుకొని చనువుంటే అరిచి గొడవపెట్టి సాధించుకొంటారు. అనువుకాని చోట మాట్లాడకుండా ఊరుకొంటాము. . . .ఇందులో అలుగుతాము, కోపం తెచ్చుకుంటాము. . .మాట్లాడటము మానేస్తాము. కానీ మీ అమ్మా నేను మాట్లాడకుండా ఉండలేమే! అది పోట్లాట కాదు. అయినా ఇక్కడ లాగా విడాకులు తీసుకోవటం లేదే. అవన్నీ మీరు అర్థం చేసుకుంటూ ఉండాలి. అయినా మా ఇద్దరి మధ్య 'ప్రేమ' లేదనుకుంటున్నారా? డేటింగ్ లేకపోతే ప్రేమ ఉండదా? మన కుక్క 'టామీ' కూడా తనకొచ్చిన భాషతో ప్రేమ చూపిస్తుంది. అరిచి కావాలనుకొన్నవి చేయించుకొంటుంది. అయినా మీరు 'ప్రేమ' అంటే ఎమనుకుంటున్నారు?" అని ప్రశ్నించాడు శశిధర్. ఎవరూ ఏమీ జవాబు చెప్పలేదు. ఈ దేశంలో మీకు 'డేటింగ్' అంటే ఏమిటో తెలుసు. డైవర్స్ గురించి తెలుసు. స్కూల్లో 'సెక్స్ ఎడ్యుకేషన్' గురించి చెపుతుంటారు. మరి 'ప్రేమ' గురించి కూడా చెప్పేవుండాలే. మరి 'ప్రేమ' అంటే ఎమిటి " . . . వాట్ ఈస్ లవ్" అని అడిగాడు శశిధర్.

అరవింద పిల్లల ఇబ్బంది తొలిగించటానికి "ఐ లవ్ మై ఫామిలీ" (నేను నా కుటుంబాన్ని ప్రేమిస్తాను) అని అంది. దాన్నందుకొని సీమంత్, "నేను మా అమ్మా, నాన్నని ప్రేమిస్తాను" అని ఇంగ్లీష్‌లో అంటూ అమ్మని కరచుకొన్నాడు. శశాంక, "ఐ టూ లైక్ ఎవ్విరిఒన్ ఇన్ ది ఫామిలి" అన్నాడు. "ఓ! శశాంకకు 'లైక్' కు, 'లవ్' కు బేధం తెలిసిందన్నమాట" అని అనుకున్నాడు శశిధర్. శమంత ఏమీ మాట్లాడకుండా ఇంకో సోఫాలో ఉన్న 'సోఫా త్రో' భుజాల చుట్టూ



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21 Real Estate for Your World

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

కప్పుకొని సోఫాలో ముడుచుకొని కూర్చుంది. "కూతురు 'ప్రేమ' గురించి మాట్లాడటానికి సిగ్గు పడుతోందా?" అని అనుకున్నాడు శశిధర్.

శశాంక సమాధానం వినగానే "ప్రేమ అంటే ఇష్టపడటం" అన్నమాట. అయితే నాకు టామీ ఇష్టం. . . అన్నం తినటం ఇష్టం. . పుస్తకం చదవటం ఇష్టం. ఇదంతా ప్రేమేనా? "ఇష్టపడటము" అన్నది ప్రేమలోని ఒక భాగం మాత్రమే. ఇక ప్రేమంటే?. . . సీమంత్ "వుయ్ డోన్ట్ లైక్ స్ట్రేంజర్స్" అన్నాడు. "నిజమే! మనం కొత్తవారిని ప్రేమిచము." కానీ ఆ కొత్తవారే తరువాత స్నేహితులైతే. మీ అమ్మా, నేను పెళ్ళయ్యేదాకా కొత్తవారమే. ఒకరికొకరు బాగా తెలియదు కూడా. . . .మరి "లవ్ దై నైబర్స్" "ఇరుగు పొరుగు వారిని ప్రేమించు." వాళ్ళు మనకి కొత్తవారే కదా! వారి గురించి తెలియను కూడా తెలియదు. అయినా ఇష్టపడతాము. . . ఎందుకు? ఒకళ్ళకొకళ్ళు సహాయం చేసికొంటాము. అంటే ఈ 'ప్రేమ' లోనే 'సహాయం' వుంది. అందుకే 'జీసస్' అందరికి హెల్ప్ చేశాడు" అన్నాడు సీమంత్. సంభాషణ తప్పుదారి పడుతుందని "నువ్వు కాసేపు మాట్లాడకుండా కూర్చో" అని చెప్పాడు శ్రీధర్ సీమంత్ తో. మనం బెగ్గర్స్ కు కూడా సహాయం చేస్తాము కదా! ఎందుకంటే వాళ్ళమీద జాలి, కరుణ. అంటే 'ప్రేమ'లోనే ఇష్టపడటమే కాక సహాయము, జాలి, కరుణ, దయ, సానుభూతి, వినయము, త్యాగము అన్నీ కలిసినదే ప్రేమ. చూసారా! ఎన్ని గుణాలతో కలిసిందో ప్రేమ. మేము అప్పుడప్పుడు మిమ్మల్ని కోప్పడతాము కదా! ఎందుకని? "మా బాగు కోసము" అన్నది శమంత. "అంటే ఈ ప్రేమలోనే కోపతాపాలు కూడా ఉన్నాయన్నమాట. అసహనంగా కదిలాడు శశాంక. "అయితే మనలో ప్రేమ ఉందని ఎలా చెపుతాం. ఎలా తెలియజేస్తాము?

శమంత కుక్క టామీని దగ్గరకు తీసుకొని "హగ్ లేక దగ్గరికి తీసుకొంటాం" అని అంది. సీమంత్ "ముద్దు పెట్టుకుంటాం" అని సిగ్గుపడుతూ నవ్వేడు. "అబ్సొల్యూట్‌లీ కరెక్ట్! ముమ్మాటికి నిజం. హగ్ ముద్దే కాదు. ఎద్దైనా ఫిజికల్ గా తెలుపుతాము. మన ప్రవర్తన (బిహేవియర్) అంటే మన శరీరపు భాష (బాడీ లాంగ్వేజ్) లో చెపుతాము. అంటే చూపులతో, నోటితో చెపుతాము, ముద్దు పెట్టుకుంటాము, చేతులు పట్టుకుంటాము. మన శరీరంతో చెపుతాము, చేస్తాము. మన ప్రేమని ఎక్కువగా "స్పర్శ" లేక "టచ్" తో చెపుతాము. చిన్నపిల్లలతో నైనా , పెద్దవాళ్ళతో అయినా. అన్నిటికంటే మరువలేనిది "స్పర్శ". అందుకనే పెద్దవాళ్ళు ఇది గుర్తించి వయసు వచ్చిన మగా, ఆడ ఒకళ్ళనొకళ్ళు తాకకూడదు అన్నారు. ఫిజికల్ టచ్ దేనికైనా దారి తీయవచ్చు. అందుకనే ఇక్కడ కొంతమంది అమ్మాయిలు 13 ఏండ్లకే తల్లులవుతున్నారు.." అంటుండగా శశాంక్ "నాకు అయిస్క్రీం కావాల"న్నాడు. శమంత, సీమంత్ మాకూ కావాలన్నారు. శశిధర్ కు అర్ధమయిపోయింది. తమ సంభాషణ శశాంకకు నచ్చటం లేదని. వెంటనే "అరవిందా! నువ్వు అందరికి అయిస్క్రీం పట్టుకొని రా. నేను మన డేటింగ్ గురించి వీళ్ళకి చెపుతాను" అని చెప్పాడు శశిధర్.

"మా డేటింగు ఎలా అయిందంటే. . . " అని కొద్దిసేపు ఆగాడు. సీమంత్ "చెప్పు డాడీ! ఎలా అయింది?. . " అని ఉత్సాహం చూపించాడు. ఓరకంట శశాంకని, శమంతని చూసాడు శశిధర్. వాళ్ళు వినటానికి సిద్ధంగా ఉన్నట్లనిపించి, "అమ్మా, నేను ఒకే స్కూలులో చదివేవాళ్ళం. అమ్మ నాకంటే రెండు క్లాసులు తక్కువ. నేను టెన్త్ గ్రేడులో ఉన్నప్పుడు తను ఎయిత్ గ్రేడులో ఉండేది. అమ్మని అలా చూస్తూ ఊహల్లో ఉండేవాడిని. అమ్మ అప్పుడప్పుడు నన్ను చూసినప్పుడు చిన్నగా నవ్వీనవ్వనట్లుండేది. మేము చుట్టాలింట్లో ఏ పండుగ రోజుల్లోనో కలిసినపుడు అందరి పిల్లలతో బాటు ఏదో కొద్దిగా మాట్లాడుకొనేవాళ్ళం. ఆ తరువాత అమ్మావాళ్ళు వేరే ఊరికి వెళ్ళిపోయారు. కానీ నేను అమ్మని మరిచిపోలేదు. ఏదో ఒక మధురభావం ఉండేది. ఆ రోజుల్లో అమ్మాయిలు, అబ్బాయిలు మాట్లాడుకునేవారే కాదు. ఇక ఒకళ్ళనొకళ్ళు ముట్టుకోవడము అన్నది లేనే లేదు. కానీ ఊహల్లో మాత్రము ముట్టుకోవాలీ అన్న భావం ఉండేది. ఆ భావన ఒక 'బంధం' తో కూడి ఉండేది. 'బంధం' ఉన్నప్పుడే 'ప్రేమ' కూడా బలిష్టంగా ఉంటుంది." అన్నాడు శశిధర్. "అంటే ఒక ఫీలింగులోనే 'బంధం' ఏర్పడిందా?" అన్నాడు శశాంక. శశిధర్ "అంతే! ఆ వయసులో అంటే ఇప్పుడు నువ్వు వున్న వయసులో అన్నీ రంగులమయం. అంతా ఆనందం. అన్నీ కావాలను కోవటమే కదా! యామై కరెక్ట్? అందుకనే స్నేహితులు తొందరగా మారిపోతుంటారు. నిలకడ ఉండదు." అని జవాబు నాశించకుండా ఇంకా ఇలా అన్నాడు. "బంధం అన్న భావన ఉన్నప్పుడు మిగతావేమీ కనుపించవు. ఆ భావనే ఉంటుంది. ఇక్కడ స్నేహితులు మారిపోవటమే కాదు, 'స్పర్శ' ఫిజికల్ టచ్ ఎక్కువగా ఉంటుంది కనుక దాన్ని తీర్చుకుంటున్నకొద్దీ ఇంకా కావాలని అనిపిస్తుంది. కానీ 'బంధం' ఏర్పడదు. అందుకనే ఆ 'బంధం' కోసమే 'పెళ్ళి' అన్నది. ఏ దేశంలో అయినా, ఏ మతములో నయినా, ఏ జాతిలో నైనా ఈ 'పెళ్ళి' పదం తరతరాలుగ ఉంటోంది". అన్నాడు. ఇంతలో శమంత "అల్టిమేట్ గోల్ ఆఫ్ లవ్ ఈస్ ఓన్లీ మారేజ్. ఈస్ ఇట్?" అని ప్రశ్నించింది. మొహంలో ఏ భావం ప్రదర్శించగుండా. "వెరీ గుడ్ మంచి ప్రశ్న వేశావు. అందుకనే పెళ్ళి జరిగినపుడు "కష్టాల్లో, సుఖాల్లో కూడా సహచరులుగా ఉంటాము" అని ఒకరికొకరు ప్రామిస్ చేసుకుంటారు. 'బంధం' కోసము ముడి వేస్తారు, కొందరు 'రింగులు' మార్చుకుంటారు. ఆ 'బంధం' సంసారానికి 'నాంది' అవుతుంది. నేను, నా సంసారం, నా వాళ్ళు అన్నది మొదలు అవుతుంది. అప్పుడే 'బాధ్యత' లేక రెస్ పాన్సిబిలిటి అన్నది మొదలవుతుంది.

అందుకే నేను మీ అమ్మను మాత్రం అప్పుడే పెళ్ళి చేసుకోలేదు.

నా బాధ్యత నాకు తెలుసు. మా అమ్మా, నాన్న మమ్మల్ని పెంచటానికి ఎంత కష్టపడ్డారో అలాగే నా పిల్లల్ని పెంచటానికి కష్టపడాలి. దానికి డబ్బు, అది సంపాదించటానికి చదువు. . . . ఏ పని చేసినా ఈ దేశంలో నాలుగు డబ్బులు వస్తాయి. కానీ ఆ వయసుకు తగ్గ జ్ఞానమే ఉంటుంది. కానీ చదువు వల్ల వచ్చిన జ్ఞానము ఉండదు. బాధ్యత కూడా దానికి తగ్గట్టే ఉంటుంది. కనుక వయస్సు ముఖ్యం." అన్నాడు శశిధర్. "మరి ఇండియాలో చిన్నప్పుడే పెళ్ళి చేసేవాళ్ళు కదా?" అని ప్రశ్నించింది శమంత. "నిజమే! అప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అందరూ కలిసి ఆ చిన్నవాళ్ళకు జీవితం అంటే ఏమిటో నేర్పించేవారు." అన్నాడు శశిధర్.

"జ్ఞానము, బాధ్యత అన్నవి మనం పెద్దవాళ్ళ దగ్గరే నేర్చుకుంటాము. ఒకవేళ పుస్తకాలు చదివి నేర్చుకున్నా అది వ్రాసింది పెద్దవాళ్ళే కదా! అనుభవం ఉన్నవాళ్ళే కదా. . . బాధ్యత తెలుసుకునేదాకా అమ్మ కోసము వెయిట్ చేశా. అదృష్టవశాత్తు అమ్మా వాళ్ళూ కలిసారు. "ఒకవేళ అమ్మ కలవకపోతే. . . " అని ప్రశ్నార్ధక మొహం పెట్టాడు శాశాంక. "ఇంకో అమ్మాయిని చూసి పెళ్ళి చేసుకునేవాడినేమో!" అని జవాబిచ్చాడు శశిధర్. "అంటే ఈ ప్రేమ, బంధం ఒట్టిదేనా?. . . " అన్నాడు శశాంక. . . . "నిజమే. ఈ ప్రపంచములో ప్రతిదీ మారుతూ ఉంటుంది. చేంజ్ ఈస్ ట్రూ. కానీ గాలిపటాన్ని ఇష్టం వచ్చినట్లు ఎగరినిస్తే, అది గాలివాటుకు అలా వెళ్ళిపోతుంది. ఎక్కడో చిక్కుకుపోతుంది, చిరిగిపోతుంది. తెగిపోతుంది కూడా. కానీ దారాన్ని స్థిరంగా పట్టుకొని ఎగరవేస్తే నిలకడగా ఎగురుతుంది. అంతే జీవితం కూడా. పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించుట నేర్చుకోవాలి" అని వివరించాడు శశిధర్.

ఇంతలో అరవింద ఐస్క్రీం తెచ్చింది. అందరూ తింటూంటే శశిధర్, "ఇదంతా మీ కెందుకు చెపుతున్నానంటే. . . మీ అందరూ పెద్దవాళ్ళవుతున్నారు. ఇండియన్‌లా, అమెరికన్‌లా రెండు విధాలా పెంచాను. మీ వయసు అమ్మాయిలు, అబ్బాయిలు కలసి, మెలసి మెలగుతారు. కానీ బాధ్యతారహితంగా పెరుగకూడదు. ప్రతి వ్యక్తికి విలువ, గౌరవం ఇవ్వాలి. అమ్మాయిలు చులాగ్గా దొరుకుతారని, అబ్బాయిలు అమ్మాయిల వలలో పడతారని అనుకొని మన జీవితాల్ని విలువ లేకుండా చేసుకొకూడదు. ఇక్కడ డేటింగ్ చేసుకునే అమెరికన్ అబ్బాయిలు, తను ఎన్నుకున్న అమ్మాయిల తల్లితండ్రుల ఆమోదం లేక పర్మిషన్ తీసుకొని బయటకి తీసుకొని వెళ్ళి తరువాత ఇంటిదగ్గర దింపి వెడతాడు. ఆ తల్లితండ్రులు అతన్ని చూసి, మాట్లాడి అంచనా వెయ్యగలరు. వాళ్ళకి వాళ్ళ దేశస్తుల గురించి తెలుసు. అయినా విడాకులు ఎక్కువే. మన దేశస్తులని మనం చూసినప్పుడు వాళ్ళ రూపము, భాష, మాటతీరుని బట్టి మనం వారు ఎటువంటివారో సుమారుగా అంచనా వెయ్యగలము. కానీ ఒక అమెరికనుని గానీ ఇంకో దేశస్తుడుని అంచనా వెయ్యటం కష్టం. ఫ్రెండ్‌షిప్ చేసుకొని తెలుసుకోవచ్చేమో నాకు అంతగా తెలియదు. వయస్సు వస్తున్న కొద్దీ భావాలు, ఉద్దేశాలు, ఆలోచనలు, అవసరాలు అన్నీ మారుతుంటాయి. కనుక ఇద్దరి మధ్య కంపాటబిలిటి లేక కన్సిస్టెంట్ అగ్రిమెంట్ ఒకేలా ఉండకపోవచ్చు. అడ్జెస్టమెంట్ లేక సమాధానపడిపోవటమే ఉంటుంది.

"బంధం" లో "నిస్వార్ధసేవ" ఉంటుంది. స్వార్ధము అన్నది ఉండదు. అంటే ఒక కుటుంబములో తండ్రి తనకోసము ఏమీ ఆశించకుండా పిల్లల సుఖం కోసము, కుటుంబ వృద్ధికోసము. తాపత్రయపడతాడు. తల్లి పిల్లల తప్పులను క్షమిస్తూ ఆదరిస్తుంది. పిల్లలు సుఖంగ ఉండాలని, పైకి రావాలని తల్లి, తండ్రి తమ కాలాన్ని, ధనాన్ని వెచ్చిస్తారు. ఎన్నో తమ సుఖాలను వదలుకుంటారు కూడా. ఎటువంటి సేవ చేస్తారంటే పసిపిల్లలకు మనము ఏమీ కోరకుండా ఎటువంటి సేవ చేస్తామో అలాంటి మనస్తత్వం ఉంటుంది. అప్పుడే "సర్దుబాటుతనం, ఓర్పు, వినయం" వస్తుంది. భార్యా భర్తల బంధం మధ్య కూడా ఇటువంటివన్నీ ఉండి ఒకరి సుఖం కోసము తమ సుఖాన్ని వదులుకునే త్యాగబుద్ధితో ఉంటారు. ఇవన్నీ కలిసినదే "ప్రేమ". వయసు వచ్చాక తెలుసుకునేది ప్రేమ కానీ డేటింగ్ అన్న పేరుతో చేసే "రాసలీలలు" బలిష్టంగా ఉండవు. అవి తప్పు దారిన పడతాయి." .. ఇంతలో శమంత "సూసన్ ఏమి చెప్పిందంటే మన దేముడు కృష్ణుడు కూడా డేటింగ్ ఎంతో మంది గోపికలతో చేసేవాడని, పెళ్ళైన రాధతో కూడా ఉండేవాడని, పైగా అతనికి ఎనిమిది మంది భార్యలని. నిజమేనా!" అని అడిగింది శశిధర్ ని. ఆ మాటలు వినగానే పక పక మని నవ్వటము మొదలుపెట్టాడు శశిధర్. ముందు బిత్తరపోయినా పిల్లలు ముగ్గురూ కూడా నవ్వటము మొదలుపెట్టారు. వాళ్ళ నవ్వులు తండ్రిని ఓడించగలిగాము ఈ చర్చలో అన్న ధీమా ఉంది.

"మీ అమాయకత్వానికి ఏడవాలో, నవ్వాలో తెలియటము లేదు. కృష్ణునికి ఎనిమిదిమంది భార్యలు నిజమే. రుక్మిణి భక్తికి, రాధ ప్రేమకు తార్కాణాలు. పదహారువేల గోపికలతో రాసక్రీడలు సాగించాడు. కానీ వారందరూ మనిషిలోని ఆలోచనలు, భావాలు, ఊహలు, ఉద్దేశ్యాలు, సందేహాలు, సంఘర్షణలు, ఆవేశాలు, ఉద్రేకాలు, ఉత్సాహాలు మొదలైనవాటికి ప్రతిరూపాలు. ఏ గుణాలైతే మనిషికి సుఖాన్ని, దుఖాన్ని కలుగచేస్తాయో వాటి ప్రతీకలే ఈ గోపికలు. వీని గురించి కథల రూపంలో చెప్పారు. అందుకనే ఆ పురాణాలన్ని వేల సంవత్సరాలుండగలిగాయి. చాలా మంది వాటిని చదివి, వారి వారి మనస్తత్వాన్ని బట్టి అన్వయించుకుంటారు." అన్నాడు శశిధర్. మీ పిల్లలు అలా అనుకోవడములో తప్పులేదు. కానీ ఎవరైనా చెప్పినప్పుడు నమ్మేయకూడదు. ఎందుకంటే వాళ్ళు కూడా మీ వయసులోనే ఉన్నారు. మీలాగే ఆలోచిస్తారు. ఇవన్నీ పెద్దవాళ్ళ దగ్గర తెలుసుకోవాలి. మీ స్కూలులో టీచరు ఏదైనా పద్యం గురించి చెప్పినప్పుడు రచయిత

గురించి, రాసిన పరిస్థితుల గురించి, పద్యంలోని లోతైన భావాల గురించి ఎలా చెపుతారో అలాగే ఇవి కూడా తెలుసుకోవాలి." అని అన్నాడు శశిధర్.

అరవింద అప్పటికే నిద్రపోయిన సీమంతుని తన ఒళ్ళో సరిగ సర్దుకుంటూ, "ఏమండీ! 'లవ్ ఈజ్ బ్లైండ్' అని ఎందుకన్నారు?" అని భర్తను ప్రశ్నించింది. అరవిందకు ఎప్పుడూ పిల్లలు అమెరికన్స్‌ని లవ్ చేస్తారేమోనని భయం. అందుకనే ఈ ప్రశ్న" చెప్పాను కదా. నిజమైన ప్రేమ బంధం ఉన్నప్పుడు ఇంక అదే ఆలోచన ఉంటుంది. ఇక మిగతావేవీ ఉండవు. ఆ 'బంధం' ఉన్నప్పుడే 'స్టెడీ' గా ఉంటారు. కానీ ఈ దేశంలో అది కూడా తక్కువై పోతోంది.

ఇంతలో శశాంక, "మరి మీరు మీ కల్చరు పాటించటం లేదుకదా, మరి మమ్మల్ని . . . " అంటున్నప్పుడు మధ్యలోనే ఆపి.. . . శశిధర్, "మీ వయసులో నున్న పిల్లలు తల్లితండ్రులను వేసే ప్రశ్నే వేశావు. దానికి జవాబివ్వాల్సిన బాధ్యత ప్రతి తల్లితండ్రులకుంది. మేము హిందూ సంస్కృతి పాటిస్తున్నాముకనకే మీరు మమ్మల్ని ప్రశ్నించటానికి అవకాశము వచ్చింది. ఈ దేశములో ఇబ్బంది కలగనంతవరకే మన సంస్కృతి పాటిస్తున్నాము. డ్రెస్ కోడ్ ఉన్న ఆఫీసులలో చీర కట్టుకొని, బొట్టు పెట్టుకొని ఆఫీసుకు వెళ్ళము కదా!

అయినా ప్రతి దేశానికి కాలమాన, వాతావరణ పరిస్థితుల ప్రకారము వేషభాషలు, పాలన పోషణము, సంప్రదాయము, ఆహార, ఆచార వ్యవహార వ్యవస్థలు, పద్ధతులు, కొన్ని నిబంధనములు ఉన్నప్పుడు వానివలన కలిగే లాభనష్టాలుంటాయి. లోటుపాట్లుంటాయి. ఏదీ పెర్‌ఫెక్ట్ కాదు. ఇవన్నీ సగటు మానవుని వ్యక్తిత్వాలకు, విలువలకు ప్రాధాన్యత నిస్తాయి. అన్నిదేశాల సంస్కృతులు విభిన్నంగా ఉంటాయి కాని ఒకటి ఎక్కువ, ఒకటి తక్కువ కాదు. ఏ దేశపు సంస్కృతి ఆ దేశపుదే ఒక సంస్కృతిలో పెరిగినవారికి ఇంకొక సంస్కృతికి అలవాటు పడటానికి ఆచరించటానికి చాలా కాలము పడుతుంది. అసలు ఒక దేశపు సంస్కృతిని ఇంకో దేశపు సంస్కృతితో కలవడం కష్టం. సాధ్యమైనంతవరకు తమ సంస్కృతిని కాపాడుకుంటూ ఇంకోదానికి అలవాటు పడటానికి ప్రయత్నిస్తారు. అందుకే ఇండియానుండి, ఇతరదేశాలనుండి వచ్చినవారికి నిరంతర సందేహాలు, సంఘర్షణలు. తల్లితండ్రులు వారు పెరిగిన సంస్కృతిలో పెంచగలరు, చెప్పగలరేకానీ ఇంకొక దానిని చెప్పలేరు. నేర్పలేరు. ఒకవేళ ఏదోవిధంగా నేర్చుకున్నా శరీరపు రంగు, ఆకృతి, భాష మాట్లాడే విధానము వారిని ఇంకో సంస్కృతికి దూరంగా నిలబెడతాయి. అందుకనే ఇక్కడ నల్లవాళ్ళు, చైనావాళ్ళు, మనము విభిన్నంగా ఉంటాము.

ముఖ్యంగా మనము తెలుసుకోవలిసినది ఏమిటంటే ముందు మన సంస్కృతిలో పెరిగిన తరువాత, ఇంకో సంస్కృతి గురించి అభిప్రాయము తెచ్చుకొని మనకు ఏదికావాలనుకుంటే అది చేయవచ్చు. దానివలన కలిగే సుఖ, దుఖాలని సమానంగా ఎదుర్కోవాలి. మీరు పెద్దవాళ్ళయ్యాక మీ ఇష్టమే కదా!" అని ఒక విధమైన ఆమోదన ఇచ్చినట్లన్నాడు. మళ్ళీ "ఈ డేటింగ్ అన్నది అన్ని దేశాలలో తరతరాలుగా ఉన్నది. మనదేశంలో కూడా ఉన్నది. బావామరదళ్ళు, పెళ్ళి మాటలు జరిగిన కుర్రకారు, చిన్నప్పటి స్నేహితులు వివాహము చేసుకుందామనుకున్నప్పుడు ఒకరినొకరు తెలుసుకోటానికి కలుసుకునేవారు. చాటుమాటుగా కంటే బాహాటంగా కలుసుకునేవారు. కొందరి ఇళ్ళల్లో కాబోయే అల్లుళ్ళని ఆహ్వానించేవారు. కానీ అవన్నీ నాలుగు గోడల మధ్యే ఉండిపోయేవి. హద్దుల్లో ఉండేవి. నేను చెప్పదలిచినదేదో చెప్పాను. ఇక మీ ఇష్టం." అన్నాడు శశిధర్.

"మరీ మీరు ఎక్కువ చెప్పినట్లున్నారు." అని అరవింద అన్నది. అందుకు శశిధర్ "వీళ్ళు గంటలు, గంటలు స్కూలులో పాఠాలు వినటం లేదా! అన్ని కూడా అర్థం అవుతాయి. మనం తక్కువగా అంచనా వేస్తాము ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు" అని ఇంకా "చాలా సేపు కూర్చున్నారురా, బంగారాలురా మీరు" అని ప్రేమగా అని "చివరిగా ఇంకొక్కటి ఉంది అది కూడా చెప్పాశాక ఆపేస్తానే" అని అన్నాడు శశిధర్. "లవ్ యట్ ఫస్టు సైట్" . . . అందరూ కొంచెం ఉత్సాహంగానే చూసారు. "ఏ ఇద్దరి మనుష్యుల కళ్ళు కలిసినపుడు అంటే ప్యూపిల్‌తో ప్యూపిల్ (కనుపాపతో కనుపాప) కలిసినపుడు ఒక క్షణం అలా ఉండిపోతుంది. (ఇది ఎప్పుడో కానీ జరగదు.) అది మగ కానీ ఆడవాళ్ళు కానీ. అదే ఒక మగ, ఆడ అయితే ప్రేమ పుట్టొచ్చు. కానీ గ్యారంటీగా చెప్పలేము. ఒకోసారి ఆ కనులు వెలిబుచ్చే భావాల బట్టి ఉంటుంది. మన దేశంలో కళ్ళలో చూస్తూ మాట్లాడము. ఇదివరకు నిషేధం కూడా. ఈ దేశంలో కళ్ళలో చూసి మాట్లాడకపోతే తప్పు. ఇవన్నీ మనిషి నిర్ణయించినవి." అని ముగించేశాడు. "గుడ్ నైట్" అని తన బెడ్ రూముకు దారి తీశాడు.

అరవింద బెడ్ రూములో శశిధర్‌తో "అసలు 'బంధం' గురించి చెప్పనేలేదుకదండీ!" అని అన్నది. "ఎలా చెపుతాను. అది చెప్పలేనిది. వివరించలేనిది. అనుభవంలోకి రావాలి. 'ఒక అన్ కండిషనల్ స్టేట్'. కర్త (సబ్జెక్టు), కర్మ (అబ్జెక్టు) లేని ఒకే ఒక్క అందమైన స్థితి. సత్యమైనది, శివమైనది, (ఒకటే) మధురమైనది. సత్యం, శివం, సుందరం" అని హాయిగా నవ్వేడు.

అరవింద శశిధర్ పక్కకు చేరుతూ "నాదో ప్రశ్నండీ" అని "భగవద్గీతలో కృష్ణుడు బంధాలు వదిలివేయమన్నాడు కదండీ" అన్నది. "నిజమే. ప్రతి వ్యక్తి తన ధర్మ ప్రకారం తన కర్తవ్యం ముగించి, దాని బంధాన్ని వదిలివేయమన్నాడు. అంతే కానీ "ఈ బంధాన్ని కాదు" అన్నాడు అరవిందను తన చేతులతో బంధిస్తూ.

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**
**Emergencies seen promptly**
Convenient Hours
Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS
Travel Services
Representative

# Shanthi Travel, Inc.

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

**SATYAM SRIKONDA, PRESIDENT**

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time